నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
శుక్రవారం డిసెంబర్ 20, 2024 www.navatelangana.com

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నాంపల్లి

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర 6వ మహాసభల పోస్టర్లను గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భోజనం విరామ సమయంలో మండల విద్యాధికారి మల్లికార్జునరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నెల 28,29, 30 తేదీలలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్స్‌లో జరగనున్న రాష్ట్ర 6వ మహాసభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్, యుటిఎఫ్ నాంపల్లి మండల ప్రధాన కార్యదర్శి కస్పరాజు వెంకన్న, ఉపాధ్యక్షులు పల్లేటి వెంకటయ్య, కొండమీది కృష్ణవేణి, ఉపాధ్యాయులు దీవంత, సంపత్, లక్ష్మణ్,శంకరయ్య పాల్గొన్నారు.

డాక్టర్ మూసా అలీ ఖాన్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

విజయవాడలో గురువారం నిర్వహించిన టాలెంట్ ఐకాన్ అవార్డులో మిర్యాలగూడకు చెందిన డాక్టర్ మూసా అలీ ఖాన్‌ను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. అడ్వకేట్ బి.రాధికారావు, ఇంటర్నేషనల్ ఎంటర్ ప్రెన్యూర్ సోషల్ యాక్టివిటీస్ అను గ్రూప్ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ గాజుల శ్రీదేవి, నిర్వాహకులు ఇమ్మానుయేల్ చేతుల మీదుగా మూసా అలీ ఖాన్ టాలెంట్ ఐకాన్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా మూసా అలీ ఖాన్ మాట్లాడుతూ ఆరు నెలల చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు సెల్ ఫోన్ కు అడిక్ట్ అవుతున్నారని, అటువంటి వారికి వ్యాయామం ఉండకపోవడంతో అనారోగ్యాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. పిల్లలకు పాటలు, సంగీతం, సంస్కృతిక కార్యక్రమాలను చిన్నప్పటి నుంచే అలవాటు చేయాలని సూచించారు.

అంబేద్కర్ నామస్మరణే దేశ ప్రజలకు రక్ష

- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున
- అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-క్లాక్‌టవర్

పాలడుగు నాగార్జున కేవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు. ఈ దేశ సకల జనులకు సర్వహక్కులను ప్రసాదించి బాధ్యతలను అప్పజెప్పి మార్గదర్శిగా నిలిచిన అంబేద్కర్ భారతీయ సమాజానికి ఆరాధ్యుడని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున అన్నారు. పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడిన తీరును నిరసిస్తూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని సుభాష్ విగ్రహం దగ్గర అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమిత్ షా ఒంటినిండా మనువాద భావజాలాన్ని నింపుకొని అంబేద్కర్ ని అవమానకరంగా మాట్లాడడం ఈ దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరచడమేనన్నారు.ముఖ్యంగా ఈ దేశంలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు హక్కుల పరంగా బాధ్యతల పరంగా రక్షణలను కల్పిస్తూ వారి ఎదుగుదల కోసం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం సర్వోన్నతమైనదని అది జీర్ణించుకోలేని మనువాద పాలకులు కులాధిపత్య, మతాధిపత్య భావజాలాన్ని విస్తరింపజేయడానికి సమ సమానత్వాన్ని ఆకాంక్షించిన అంబేద్కర్‌ని విస్మరిస్తున్నారని ఇది భారత రాజ్యాంగ ఆకాంక్షలకు వ్యతిరేకమన్నారు. తక్షణమే దేశ ప్రధానమంత్రి కేంద్రమంత్రి మోడీ అమిత్ షాలు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు మాట్లాడుతూ ఈ దేశ ప్రజలు జీవించడానికి కావలసినటువంటి జీవించే హక్కు, స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతృత్వం,సామాజిక న్యాయం ఇలా అనేక రకాలైన ప్రజాస్వామిక విలువలను అందించిన మహనీయుడు అంబేద్కర్ ని "స్మరించడం" ఏ నేరం కిందికి వస్తుందో అమిత్ షా రుజువు చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె నర్సింహా బొల్లు రవీందర్ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మినారాయణ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మనుపటి బిక్షం, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కొండా అనురాధ వ్యాకస జిల్లా నాయకులు మన్నెం బిక్షం ,నాయకులు పరిపూర్ణ చారీ, అద్దంకి రవీందర్, జిల్లా అంజయ్య ,అవుటా రవీందర్, శంకర్ శివ సైదులు ,తదితరులు పాల్గొన్నారు.





హాలియా : కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను పార్లమెంటు సాక్షిగా అవమానించారని, ఎగతాళి చేసి అహంకారంగా మాట్లాడటాన్ని ప్రజలు ప్రజాస్వామిక వాధులు ఖండించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్), ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం హాలియాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను మాట్లాడుతూ అమిత్ షా అంబేద్కర్ పట్ల ఆర్ ఎస్ ఎస్ బీజేపీ కి ఉన్న అవగాహనను వ్యక్తం చేశారని అట్టడుగు వర్గాల పట్ల వారి వైఖరిని చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీస్ జిల్లా ఉపాధ్యక్షులు దైద శ్రీను, జిల్లా నాయకులు దుబ్బ రాంచంద్రయ్య, ఎస్ ఎఫ్ ఐ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు కారంపూడి ధనమ్మ, కేవీపీస్ జిల్లా నాయకులు దొంతాల నాగార్జున, దోరేపల్లి మల్లయ్య, సీఐటీయూ జిల్లా నాయకులు, బషీర్, జగదీశ్, పోదిల వెంకన్న, మేకల వెంకన్న,పండు,రవి నాయక్, సతీష్, అరవింద్, శివ పాల్గొన్నారు.

నకిరేకల్ : సకల జనులకు సర్వహక్కులను ప్రసాదించి బాధ్యతలను అప్పజెప్పి మార్గదర్శిగా నిలిచిన అంబేద్కర్ భారతీయ సమాజానికి ఆరాధ్యుడని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వంటపాక కృష్ణ అన్నారు. పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడిన తీరును నిరసిస్తూ కెవిపిఎస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని మెయిన్ సెంటర్ లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమిత్ షా ఒంటినిండా మనువాద భావజాలాన్ని నింపుకొని అంబేద్కర్ ని అవమానకరంగా మాట్లాడడం దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని కించ పరచడమేనన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు వంగూరి వెంకన్న వంటపాక వెంకటేశ్వర్లు, మర్రి వెంకటయ్య, ఆదిమల్ల సుధీర్, వంటపాక అంబేద్కర్, జమదగ్ని, దాసరి లింగయ్య, నాగయ్య ముషం అశోక్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంట్లో అవమానపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని మోడీ ప్రభుత్వం మారుస్తానికే అమిత్ షా అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా మాట్లాడారని ,భారత రాజ్యాంగం ద్వారా ఎన్నుకోబడి రాజ్యా పదవులు అనుభవిస్తూ రాజ్యాధికారాన్ని చేతుల్లో పెట్టుకొని రాజ్యాధికారాన్ని రాసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవహేళన చేసి మాట్లాడటం బీజేపీప్రభుత్వం దళితుల పట్ల వారికున్న దురుద్దేశం బయటపడిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు జంగిలి లింగ్యాయ్య యాదవ్ ఐఎన్ టి యూ సి పట్టణ అధ్యక్షులు చాంద్ పాషా ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- పోరాడుతున్న కార్మికులపై నిర్బంధాలు ఆపాలి
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్



నవతెలంగాణ -క్లాక్‌టవర్

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ పోరాడుతున్న కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ డిమాండ్ చేశారు. గురువారం దొడ్డి కొమరయ్య భవన్‌లో సీఐటీయూ నల్గొండ జిల్లా విస్తృత సమావేశం జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా నియంతృత్వంగా నిర్బంధాలు ప్రయోగించిన సందర్భంలో కార్మికులు చేస్తున్న పోరాటాల శిబిరాల దగ్గరికి కాంగ్రెస్ పార్టీ హాజరై కనీస వేతనాలు ఇతర సమస్యలు పరిష్కరిస్తామని హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకొని విజయోత్సవ సంబరాలు చేసుకుంటున్నప్పటికీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందన్నారు. హక్కుల కోసం అడగడం కోసం హైదరాబాద్ వెళుతున్న ఆశా కార్మికులు అంగన్వాడి గ్రామపంచాయతీ మున్సిపాలిటీ కార్మికులను అర్ధరాత్రి ఇండ్ల మీద దాడి చేసి అరెస్టులు చేస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సర్వ శిక్ష ఉద్యోగులు గత పది రోజులుగా రెగ్యులర్ చేయాలని ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీలెత్తినట్టు వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్రంలో కనీస వేతనాల సలహా మండలి కాంగ్రెస్ పార్టీ కమిటీగా మారిందని జాతీయ కార్మిక సంఘాలకు అవకాశం ఇవ్వకుండా ఏకపక్షంగా సలహా మండలి నియమించుకోవడం సిగ్గుచేటన్నారు. ఆ సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ ఈనెల 24,25 తేదీలలో ఆశా వర్కర్స్ బస్సుజాత నల్గొండ జిల్లాలో పర్యటన ఉన్నదని, గ్రామపంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మె 27,28 తేదీలలో జరుగుతుందని అంగన్వాడీ, మున్సిపల్, మధ్యాహ్న భోజనం తదితర రంగాల కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని జరుగుతున్న ఆందోళనలో కార్మికులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణాచారి జిల్లా ఉపాధ్యక్షులు డబ్బికారు మల్లేష్, ఎండి సలీం, అవుత సైదులు, ప్రమీల, సహాయ కార్యదర్శులు దండెంపల్లి సత్తయ్య, చింతపల్లి బయన్న, నల్ల వెంకటయ్య, మల్లు గౌతంరెడ్డి ఏర్పుల యాదయ్య, కానుగు లింగస్వామి, జిల్లా కమిటీ సభ్యులు మండల కన్వీనర్లు జిట్ట నగేష్ పోలే సత్యనారాయణ తిరుపతి రామ్మూర్తి, వంటపాక వెంకటేశ్వర్లు భీమగాని గణేష్ దయానంద్, సుధీర్ రామచంద్రం వెంకటమ్మ మహేశ్వరి, మంత్రాల మంగమ్మ తదితరులు పాల్గొన్నారు

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాల్లో గంజాయి విక్రయిస్తున్న ఒక యువకుడిని అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ రాజశేఖర్‌రాజు తెలిపారు. గురువారం టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామానికి చెందిన సిరికొండ భానుప్రకాశ్ గత కొంతకాలంగా మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్‌లో నివాసం ఉంటూ గుట్టుచప్పుడు కాకుండా గంజాయి వ్యాపారం నిర్వహిస్తున్నాడు. ఉదయం 10గంటల సమయంలో పట్టణంలోని బోటింగ్‌పార్క్ శివాలయం వద్ద గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం రావడంతో వన్‌టౌన్ పోలీసులు దేవాలయం వద్దకు వెళుండడంతో సమీపంలో వ్యక్తి సంచితో పారిపోతుండడంతో పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. నిందితుడిని విచారించగా అతను చెడు వ్యసనాలకు బానిసగా మారి కోదాడకు చెందిన అఖిల్, డేంజర్ రాఘవలు పరిచయమై గంజాయికి అలవాటుపడ్డారు. 2023 సంవత్సరంలో అఖిల్, రాఘవలతో కలిసి ఒడిషా- ఆంధ్రప్రదేశ్ బార్డర్‌లోని కుర్మనూరు గ్రామంలో ఒక వ్యక్తి దగ్గర 1.5కేజీల గంజాయిని కొనుగోలు చేసి దాన్ని 50గ్రాములు, 100 గ్రాముల ప్యాకెట్లుగా మార్చి హైదరాబాద్‌లో ధూల్‌పేట, పటాన్‌చెరు, గీతం కాలేజీ దగ్గర, ఇబ్రహీంపట్నం సిద్ధార్థ కాలేజీ దగ్గర, మిర్యాలగూడ పట్టణంలో విక్రయించగా లాభాలు వచ్చాయి. దీంతో తిరిగి కష్టపడకుండా తక్కువ సమయంలో డబ్బులు సంపాదించాలనే దురుద్దేశ్యంతో నవంబర్ నెలలో భద్రాచలం మీదుగా కుర్మనూరుకు వెళ్లి ఓ వ్యక్తి దగ్గర 2.5కేజీల గంజాయి రూ. 12,500కు కొనుగోలు చేశారు. దీనిలో 1200 గ్రాములను అమీనాబాద్‌లోని తన ఇంట్లో ఉంచుకున్నాడు. మిగతా గంజాయిని ప్యాకెట్లుగా మార్చి హైద్రాబాద్‌లో పలు చోట్ల విక్రయించాడు. మిగిలిన గంజాయిని మిర్యాలగూడలో విక్రయించేందుకు తీసుకొస్తుండగా పోలీసులు నటెంటఎరాంరకె, నిందితుడి నుంచి 1.3కేజీల ఎండు గంజాయి, మొబైల్, రూ.2400 నగదు స్వాధీనం చేసుకొని కోర్టులో రిమాండ్ చేశారు. ఈ కేసుతో సంబంధం ఉన్న ఇతర నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో సీఐలు నాగార్జున, కరుణాకర్, ఎస్ఐ సుధీర్‌కుమార్, సిబ్బంది వెంకటేశ్వర్లు, తమీజొద్దిన్, వీరబాబు, నరసింహా పాల్గొన్నారు.

అర్హులైన వారికే పట్టాలు పంపిణీ చేయాలి

- మాజీ మంత్రి జానారెడ్డి



నవతెలంగాణ-నాగార్జునసాగర్

ధరణి భూ సర్వేలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న తిరుమలగిరి సాగర్ మండల పరిధిలో ప్రభుత్వం, అటవీ శాఖ భూములకు సంబంధించి అర్హులైన వారికే పట్టాలు పంపిణీ చేయాలని మాజీమంత్రి కాంగ్రెస్ సీనియర్ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. తిరుమలగిరి సాగర్ మండల పరిధిలో రెవెన్యూ అధికారులు నిర్వహించిన సర్వే పూర్తిస్థాయికి చేరుకోవడంతో మండల పరిధిలోని రైతులకు పట్టాల పంపిణీకి రంగం సిద్ధం చేస్తున్నారు. గురువారం నాగార్జునసాగర్ విజయ విహార్ అతిథి గృహంలోని సమావేశ మందిరంలో నల్లగొండ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ లతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.. భూ పట్టాల పంపిణీ విషయంలో ప్రభుత్వంపొందుపరిచిన నియమ నిబంధనలను ,ప్రమానికలను తప్పనిసరిగా అమలుపరుస్తూ అర్హులైన ప్రతి రైతుకు పట్టాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో చండూరు ఆర్డీవో సుబ్రహ్మణ్యం, పైలెట్ ప్రాజెక్టులు భూ సర్వేలో పాల్గొన్న రెవెన్యూ అధికారులు, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-క్లాక్‌టవర్

గత ప్రభుత్వంలో ముఖ్య మంత్రి సహాయం నిధికి అర్జీ పెట్టుకున్న బాధితులకు విడుదలైన(8.67 లక్షల) చెక్కులను గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి తన నివాసం సంబంధిత బాధిత కుటుంబాలకు పంపిణీచేశారు. ఇకనైనా ప్రభుత్వం పేద ప్రజల పై పెద్ద మనసుతో సహాయనిధికి అర్జీ పెట్టుకున్న వారికి త్వరగా పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేయాలని వారికి ఆసరాగా నిలవాలని కోరారు.

గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ -మునుగోడు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో గొల్ల కురుమలకు రెండు లక్షల నగదు బదలి ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సాగర్ల మల్లేశం అన్నారు . గురువారం ఇంద్ర పార్క్ వద్ద జరిగే ధర్నా కు పాల్గొనకుండా ముందస్తు అక్రమ అరెస్టు చేయడం దారుణమన్నారు.. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను నొక్కేందుకు కుట్ర చేస్తున్నదని విమర్శించారు . గత ప్రభుత్వం గొల్ల కురుమలకు మోసం చేసినట్టే , నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీ నెరవేర్చకుండా మొండి చేయి చూయించి అప్పులు చేసి డీడీలు చెల్లించిన గొల్ల కురుమలకు డబ్బులు చెల్లించడం దారణమన్నారు. ఈ కార్యక్రమంలో యాస రాణి శీను , వేముల లింగస్వామి , వంటేపాక అయోధ్య ,వంటేపాక రమేష్ , ఎస్ మహేష్ , ఎర్ర మహేందర్ తదితరులు ఉన్నారు.

బీజేపీతోనే బలహీన వర్గాల అభ్యున్నతి

- రాష్ట్ర నాయకుడు సంజయ్ దాస్ గౌడ్



నవతెలంగాణ- చిట్యాల

ప్రధాని నరేంద్ర మోడీ బలహీన వర్గాల పక్షపాతి అని ,బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అందుకోసమే విశ్వకర్మ పథకాన్ని ప్రారంభించారని కూనూరు సంజయ్ దాస్ గౌడ్ అన్నారు. 101 బూతు కమిటీ ఎన్నికకు హాజరై బూత్ కమిటీ అధ్యక్షులు గా ఐతారాజు సైదులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సైదులు కు ధ్రువీకరణ పత్రాలు ఆయన అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్,సీనియర్ నాయకులు కన్నబోయిన మాలింగం, చికిలమెట్ల అశోక్,గుండాల నరేష్ గౌడ్,పల్లె వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వంలో నెరవేరిన

నియోజకవర్గ ప్రజల దశాబ్దాల కల

- ధర్మారెడ్డి కాలువ, పిల్లాయిపల్లి కాల్వకు నిధులు మంజూరు పట్ల హర్షం
- అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని విజ్ఞప్తి
- అసెంబ్లీలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నవ తెలంగాణ నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ ప్రజల దశాబ్దాల కల ప్రజా ప్రభుత్వ పాలనలో నెరవేరిందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు గురువారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ధర్మారెడ్డి కాలువకు రూ .129 కోట్లు, పిల్లాయిపల్లి కాలువకు రూ. 95 కోట్లు నిధులు మంజూరు చేసిన ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా నల్లగొండ జిల్లా దశాబ్దాలుగా వివక్షతకు గురైందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ఎస్ఎల్బీసీ సొరంగ మార్గం, డిండి ప్రాజెక్టు, శివనేనిగూడెం ప్రాజెక్టు అసంపూర్తిగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలన వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసి ఆయకట్టు కింద ఉన్న కాలువలను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి యుద్ధ ప్రాతిపదికన పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వను పూర్తిచేసే బాధ్యత మాది అని చెప్పినట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉత్తంకుమార్ రెడ్డియుద్ధభూమిలో ఎన్నో ఇబ్బందులు చూసిన తాను ప్రజల ఇబ్బందులు పడకుండా నీళ్ళని ఇచ్చే బాధ్యత తనదేనని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. కాలువలకు నిధులు కేటాయించక ముందే ప్రజల్లో ప్రభుత్వం ఒక విశ్వాస ఇచ్చిందన్నారు. రెండు కాలువల ద్వారా నియోజకవర్గంలో 20 నుండి 25 వరకు చెరువులను నింపి చరిత్ర సృష్టించిందన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుకు వచ్చి రూ. 35 కోట్ల నిధులు కేటాయిస్తూ జీవో ఇచ్చారని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలు ఇంకా పూర్తి కాలేదని, మరో రూ. 70 కోట్ల నిధులు కావాలని కోరారు.

రైతు నల్ల చట్టాలను విరమించుకోవాలి

నవతెలంగాణ -చిట్యాల



కేంద్ర ప్రభుత్వం నల్ల రైతు చట్టాలను తిరిగి తీసుకు రావాలనే యోచనను విరమించుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం సీపీఐ(ఎం), రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరశిస్తూ నల్ల జెండాలు, బ్యానర్ లతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిపిన ఆందోళన, పోరాటాల ఫలితంగా కొత్తగా తెచ్చిన రైతు చట్టాలను రద్దు చేస్తాం అని ప్రధాని మోడీ అధికారిక ప్రకటన చేసినా మళ్లీ తీసుకురావాలని ప్రయత్నాలు ముమ్మరం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు లడే రాములు, సిపిఎం మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు యాదయ్య, కోనేటి రాములు,జిట్ట స్వామి, రైతు సంఘం మండల నాయకులు రూపని ఇద్దయ్య, శిరసు హన్మయ్య,రాజు పాల్గొన్నారు.

పోలేపల్లి రాంనగర్ గ్రామంలో సినిమా షూటింగ్ సందడి



నవతెలంగాణ- చింతపల్లి

మండలంలోని పోలేపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన శీలం అల్వాల్ రెడ్డి కుమారుడైన శీలం భూపతిరెడ్డికి చెందిన పురాతనమైన భవనంలో మూడు రోజుల నుండి 'ఐ హేట్ మ్యారేజ్ ' సినిమా షూటింగ్ నిర్వహించారు. గురువారం చివరి రోజై నందున డైరెక్టర్ రేణుకుంట్ల పరమేష్ మాట్లాడుతూ చక్కటి కుటుంబపరమైన ఆహ్లాదకరమైన రొమాంటిక్ ఎంటర్‌టైన్‌మెంట్ అని యువత భవిష్యత్తును ముందుకు తీసుకెళ్లే సినిమా అని అన్నారు. తన స్వగ్రామమైన పోలపల్లి రాంనగర్ ఎన్నో గ్రామాలకు ఆదర్శంగా నిలిచిన అల్వాల్ రెడ్డి ఇంట్లో రిగే సన్నివేశాన్ని చేయడం చాలా సంతోషంగా ఉందని తాను చిన్ననాటి నుండి సినిమాలపై మక్కువ ఎక్కువ అని, ఎన్నో సినిమాలకు అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేశానని ఈ సినిమా డైరెక్టర్ గా పనిచేస్తున్నాను అన్నారు. హీరో సురిగి విజయ్, హీరోయిన్ జీప్సీ భద్ర, ప్రొడ్యూసర్ దయానంద్, డీఓపి విజయ్ కుమార్ సి, మ్యూజిక్ డైరెక్టర్ వరికుప్పల యాదగిరి, ఎడిటర్ ఆవుల వెంకటేష్, ఆర్టిస్టులు పృథ్వి, రవివర్మ, ప్రభావతి సాహితీ హారిక, కో డైరెక్టర్ పరిపూర్ణ చారి, సంతోష్ జయరాం రాజు సతీష్, తదితరులు ఉన్నారని తెలిపారు. సినిమా షూటింగ్ తో పోలేపల్లి రాంనగర్ గ్రామంలో ఒక పండుగ వాతావరణ నెలకొందని మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ దేవరకొండ డివిజన్ అధ్యక్షులు పడకంటి మదర్ అన్నారు. వారి వెంట సింధు మెడికల్ షాప్ ప్రొప్రైటర్ శ్రీనివాస గుప్తా గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

సమగ్ర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఎస్ఎఫ్ఐ నిరసన





నవతెలంగాణ-మిర్యాలగూడ

సమగ్ర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండలంలోని అవంతిపురం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ముందు పుస్తకాలు పట్టుకొని చదువుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర ఉద్యోగుల సమ్మెతో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన ఎంతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు.ఎంఈవో ఆఫీసులలో డీఈఓ ఆఫీస్ లో విద్యా వ్యవస్థ సంబంధించిన పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.సమగ్ర ఉద్యోగులు సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత రెగ్యులరేషన్ కోసమే పోరాటం చేస్తున్నారు తప్ప కాంగ్రెస్ కేబినెట్ లో మంత్రి పదవి కావాలనో సిఎం సీట్ కావాలనో సమ్మె చేయడం లేదన్న సంగతి మరచి తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను,డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మూడవత్ జగన్ నాయక్,కుర్ర సైదా వేములపల్లి మండల కార్యదర్శి పుట్ట సంపత్, దామచర్ల మండల కార్యదర్శి ధీరావత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : సమగ్ర శిక్షణ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల ముందు విద్యార్థులతో కలిసి నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమగ్ర శిక్షణ ఉద్యోగులు బోధన,బోధనేతర సిబ్బంది సమ్మె చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక అహంకార ధోరణితో వ్యవహరించడం సరికాదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తక్షణమే సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులతో చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించి సమ్మెను విరివింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ముస్కు రవీందర్ వేణు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : సమగ్ర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐఆధ్వర్యంలో విద్యార్థులు దామరచర్ల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ముందు పుస్తకాలు పట్టుకొని చదువుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్ మాట్లాడుతూ సమ్మె విరమింపజేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మూడవత్ జగన్ నాయక్,కుర్ర సైదా దామచర్ల మండల కార్యదర్శి ధీరావత్ వీరన్న అజయ్ విష్ణు రాహుల్ నాగరాజు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.10వేలు ఆర్థిక సాయం



నవతెలంగాణ-చండూరు

మండలంలోని జోగిగూడెం గ్రామానికి చెందిన బేరే లింగయ్య (54) బుధవారం మృతి చెందాడు. గురువారం మాజీ ఎంపీపీ తోకల వెంకన్న కుటుంబాన్ని పరామర్శించారు. లింగయ్య మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రూ.10వేల ఆర్థిక సాయం చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నేతలు ఉన్నారు.

ఇంటింటా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

నవతెలంగాణ-మునగాల



మండలంలోని గణపవరం తిమ్మారెడ్డి గూడెం, కొక్కిరేణి గ్రామలలో గురువారం ఇందిరమ్మ ఇండ్లని రశీలించారు. ఈ సందర్భంగా ఆ న్లైన్ సర్వే ను ఎగ్జిక్యూటివ్ ఇంజ నీర్ విజయ్ సింగ్, గృహ నిర్మాణ శాఖ జెఎస్ఎన్ మూర్తి, మరియు వర్క్ ఇన్స్పెక్టర్ అబ్దుల్లా, పరిశీలించి మాట్లాడారు. ఎవరైనా లబ్ధిదారులు అందుబాటులో లేన ట్లయితే వెంటనే టామ్ టామ్ లేదా ఫోను వాట్సాప్ ద్వారా ఇంది రమ్మ కమిటీల ద్వారా తెలియ జే యాని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీఓ ధారా శ్రీనివాస్, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, గణపవరం పంచాయతీ కార్యదర్శి వీరారెడ్డి, తిమ్మారెడ్డి గూడెం పంచాయతీ కార్యదర్శి జావేద్, కొక్కిరేణి గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ పవన్ కుమార్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శుక్రవారం | డిసెంబర్ 20, 2024 | www.navatelangana.com

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

- మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్

నవతెలంగాణ-కోదాడరూరల్



ఉపాధ్యాయుల సమస్యలను చట్టసభల్లో పరిష్కారం కోసం కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి హాజరయ్యారు. 2025 మార్చి నెలలో జరగబోయే వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సందర్భంగా ఉపాధ్యాయులను కలిసి ప్రచారం నిర్వహించారు. మోడల్ స్కూల్,కేజీబీవీ, సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు న్యాయం జరిగే విధంగా చట్టసభల్లో తమ గొంతుకై వినిపిస్తామని తెలియజేశారు. జీవో నెంబర్ 010 ద్వారా ప్రతినెల ఒకటో తారీఖున వేతనాలు చెల్లించే విధంగా చట్టసభలో ప్రశ్నిస్తామన్నారు. ఒకటో నెంబర్ పై ఓటు వేసి తమను గెలిపించాలని ఉపాధ్యాయుని అభ్యర్థించారు.

జాతీయ రహదారిపై ఆగని ప్రమాదాలు

- యాడాదిలో 51 రోడ్డు ప్రమాదాలు, 22 మంది మృతి, 74 మందికి గాయాలు

నవతెలంగాణ-మునగాల



65వ జాతీయ రహదారిపై నిరంతరం ఏదోఒక చోట ప్రమాదాలు జరుగుతూనే వున్నాయి. రోడ్డు ప్ర మాదాల నివారణకు పోలీసులు ఎన్ని చర్యలు చేపట్టినా యాక్సిడెంట్‌లు ఆగటం లేదు. ఈ జాతీయ రహదారిపై ప్రయాణాలంటేనే ప్రజలు జంకుతున్నారు. ఏ నిమిషంలో ఏమి జరుగుతుం దోనని ప్రజలు ఆందోళన చెందు తున్నారు. రెప్పపాటులో ప్రమాదాలు చోటుచేసుకోవటంతో క్షణాల్లో ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయి. జాతీయ రహదారి విస్తరణ అనంతరం ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని ఆశపడ్డ ప్రజలకు నిరాశే మిగిలింది. విస్తరణకు ముందు విజయవాడ నుంచి హైదరాబాద్ వరకు సింగిల్ రోడ్డుగా వుండేది. దీంతో ప్రమా దాలు అధిక సంఖ్యలో జరిగేవి. ప్రమాదాలను నివారించేందుకు చౌటుప్పల్ మండలం దండు మల్కా పురం నుంచి కోదాడ మండలం రామాపురం క్రాస్ రోడ్డు వరకు 2008-09లో రహదారిని నాలుగు లైన్లుగా విస్తరణ పనులు చేపట్టారు. ఏడాది కాలంలో రహదారి పనులు పూర్తయి అందుబాటులోకి తెచ్చారు. రోడ్డు విస్తరణ అనంతరం వాహనాల వేగం మరింత పెరిగి ప్రమాదాలు కూడా అధిక మయ్యాయి. మునగాల పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి 22కిలో మీటర్ల పొడవు వుంది. ఈ రహదారిపై ఏర్పాటు చేసిన క్రాసింగ్‌లే కొంపలు ముంచుతున్నాయి. మాధవరం సమీపంలో నేలమర్రి స్టేజివద్ద మొద్దులచెరువు, తాడువాయి, మునగాల స్టేజీల వద్ద ఒక్కొక్క క్రాసింగ్ ఏర్పాటు చేశారు. ముకుందాపురం వద్ద రెండు, ఆకుపాముల వద్ద ఒక క్రాసింగ్‌లు వున్నాయి. గ్రామాల్లో క్రాసింగ్‌లు దాటే సమయంలో అనేక మంది ప్రమాదాల భారీన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. గ్రామాల వద్ద అండర్ పాసింగ్‌లు లేని కారణంగానే ప్రమాదాల అధికంగా జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇంకా రహదారిపై అత్యధికంగా కార్లు ద్విచక్ర వాహనాల ప్రమాదాలకు గురౌతున్నాయి. డ్రైవింగ్ నైపుణ్యం సరిగా లేకపోవటం, రోడ్డు భద్రత జాగ్రత్తలు పాటించక పోవటం, అవగాహన లేకపోవటం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంగించటం వంటి చర్యల వలన ప్రమాదాలు మరింతగా పెరిగి పోతున్నాయి.

గత ఏడు సంవత్సరాలుగా రోడ్డు ప్రమాదాలను పరిశీలిస్తే..

2018లో 54 ప్రమాదాలు జరగగా 22మంది మృతి చెందారు. 39మందికి గాయాలయ్యాయి. 2019లో 48 ప్రమాదాలు జరిగి 37మంది మృతిచెందగా 66 మందికి గాయాలైనాయి. 2020లో 34 కేసుల్లో 18మంది మృతి చెందగా.. 42మందికి గాయాలైనాయి. 2021లో 55 కేసుల్లో 36మంది మృతి, 39మందికి గాయాలయ్యాయి. 2022లో 38 ప్రమాదాల్లో 32 మంది మృతి చెందగా 57 మంది గాయాల పాలయ్యారు. 2023లో 39 కేసుల్లో 21మంది మృతి చెందగా 36మందికి గాయాలు అయ్యాయి. 2024 నవంబరు 30వరకు 51ప్రమాదాలు జరగగా 22మంది మృతి 74మంది గాయాల పాలయ్యారు. మొత్తంగా గడచిన ఏడు సంవత్సరాల్లో 319రోడ్డు ప్రమాదాల్లో 188మంది మృత్యువాత పడ్డారు. మరో 353 మంది క్షతగాత్రులైయ్యారు.

ప్రమాదాల నివారణకు చర్యలు: ఎస్ఐ ప్రవీణ్ కుమార్



రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు మునగాల ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్ తెలిపారు. బైక్ మీద ప్రయాణం చేసే సమయంలో హెల్మెట్ తప్పని సరిగా ధరించాలన్నారు. కారు నడిపే వారు సీటు బెల్ట్ పెట్టుకో వాలన్నారు. అతి వేగం ప్రమాదక రమన్నారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని సూచించారు. ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని చెప్పారు. నిద్రవస్తే వాహనం పక్కకునిలిపి సేదతీర్చు కోవాలన్నారు. ప్రతి వ్యక్తి రోడ్డు నిబంధనలు పాటించాని కోరారు. రోడ్డు ప్రమాదాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామని ఆయన చెప్పారు.

శాస్త్రవేత్తలకు పుట్టినిల్లు భారతదేశం

- జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు

నవతెలంగాణ-కోదాడటౌన్



శాస్త్రవేత్తలకు పుట్టినిల్లు భారతదేశమని, వైజ్ఞానిక ప్రదర్శనలు పరిశోధన రంగాలకు నాంది పలకాలని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని సీసీ రెడ్డి పాఠశాలలో సూర్యాపేట జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 52వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సమాజానికి మనుగడ సైన్స్ అండ్ టెక్నాలజీ అని అన్నారు. సైన్స్ లేకపోతే జీవితమే లేదని విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభిరుచిని పెంచుకొని లక్ష్యాలను సాధించాలన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలకు జీవితాన్ని దారం పోసిన అబ్దుల్ కలాం వంటి శాస్త్రవేత్తల యొక్క ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రతిభకు పేదరికం అడ్డు కాదని విద్యతోనే సమాజంలో గుర్తింపు వస్తుందన్నారు. ప్రతిష్టాత్మకంగా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ను ఆయన అభినందించారు. సభాధ్యక్షులు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరులను విజ్ఞాన శాస్త్రం పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఈ వైజ్ఞానిక ప్రదర్శన దోహదపడుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా 23 మండలాల నుండి 84 ఇన్స్పైర్ అవార్డుల ప్రయోగాలు, 312 ప్రదర్శనలు పలు పాఠశాలల నుండి ప్రదర్శనలు వచ్చాయని తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటుకు సహకరించిన ప్రజాప్రతినిధులకు ఉపాధ్యాయ సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా ప్రదర్శనకు ముందు విద్యార్థులు నిర్వహించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు అనంతరం విద్యార్థుల ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించి విద్యార్థులను ప్రోత్సహించారు. వైజ్ఞానిక ప్రదర్శన లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అంబరాన్ని అంటాయి. వైజ్ఞానిక ప్రదర్శన గురు శుక్రవారాల్లో కొనసాగుతుందని ఆయన చెప్పారు డివో అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామా రావు ఆర్డీవో సిహెచ్ సూర్య నారాయణ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, జిల్లా సైన్స్ అధికారి ఎల్ దేవరాజ్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఎంపీడీవో రామచంద్రరావు, ఎంఈఓ సలీం షరీఫ్, ఛాత్రు నాయక్, కౌన్సిలర్ గంధం యాదగిరి, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు సైన్స్ ఫెయిర్ కమిటీల కన్వీనర్లు, కో కన్వినర్లు, సభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్డును వెంటనే పూర్తి చేయాలి

- సీపీఐ(ఎం) వ్యకాస, ఎన్‌పీఆర్‌డీ

నవతెలంగాణ-సూర్యాపేట



వ్యవసాయ మార్కెట్ ప్రధాన గేటు ఎదురుగా 14 నెలల క్రితం శంకుస్థాపన చేసిన సీసీ రోడ్డు నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పి ఆర్ డి) జిల్లా అధ్యక్షులు అర్వపల్లి లింగయ్య, జిల్లా సహాయ కార్యదర్శి శిరం శెట్టి రామారావు డిమాండ్ చేశారు.గురువారం స్థానిక 17వ వార్డు అంబేద్కర్ నగర్ లో అసంపూర్తిగా నిర్మించిన సీసీ రోడ్డు నిర్మాణాన్ని ఆయా సంఘాల ఆధ్వర్యంలో పరిశీలించారు. అనంతరం రోడ్డును వెంటనే నిర్మించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 అక్టోబర్ 9వ తేదీన అప్పటి జిల్లా మంత్రి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి చేతుల మీదుగా 17 వార్డు అంబేద్కర్ నగర్ లో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారని పేర్కొన్నారు. శంకుస్థాపన చేసి 14 నెలలు కావస్తున్న నేటికీ రోడ్డు నిర్మాణం పూర్తి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు నెలల క్రితం కంకర వేసి చేతులు దులుపుకున్నారని దీంతో వేసిన కంకరపై ప్రజలు నడవలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ రోడ్డుపై వికలాంగులు, వృద్ధులు, వయసు పైబడిన వారు నడవలేక కాళ్లు, చేతులు విరగొట్టుకున్న సంఘటనలు అనేకం జరిగాయని తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) టూ టౌన్ కార్యదర్శి పిండిగా నాగమణి, శాఖ కార్యదర్శి శిరం శెట్టి శ్రీనివాస్, వార్డు ప్రజలు యాకూబ్, పద్మ రూప, మంగ, రాము, ఇమామ్, పాష, విజయ, జనార్ధన్, పూలబాయి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీలింగ్ భూములకు పట్టాలివ్వాలని కోరిన ఎమ్మెల్యే సామెల్

హర్షం వ్యక్తం చేసిన మండల రైతులు

నవతెలంగాణ-నూతనకల్



మండల పరిధిలోని సుమారు 23 వందల ఎకరాల సీలింగ్ లో ఉన్న భూమిని భూమాత యాప్ ద్వారా సన్న చిన్న కారు రైతులకు పట్టాలు చేయాలని అసెంబ్లీ సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డిని గురువారం కోరడం పట్ల మండల సీలింగ్ భూముల బాధిత రైతులు హర్షం వ్యక్తం చేశారు. 60 ఏండ్ల క్రితం జెన్నారెడ్డి ప్రతాపరెడ్డి ఆధీనంలో ఉన్న వ్యవసాయ సాగు భూమిని సన్న, చిన్న కారు రైతులు కొనుగోలు చేసి సాగు చేస్తూ రెవిన్యూ రికార్డులో కొంతమంది కబ్జాలో ఉండి కూడా ధరణి యాప్ ద్వారా పట్టాకు నోచుకోక రైతుబంధు రాక ,భూమిపై స్వల్ప కాలిక రుణాలు పొందక అనేక ఇబ్బందులు పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న భూమాత యాప్ ద్వారా ఈ సమస్య పరిష్కరించాలని స్థానిక శాసనసభసభ్యులు రైతుబిడ్డ, స్థానికుడు గుర్తించి పరిష్కారం కోసం కృషి చేయడం పట్ల అనేక చిన్న సన్నకారు రైతు కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అమిత్‌షా వ్యాఖ్యలు దుర్మార్గం

కేంద్ర మంత్రివర్గం నుండి అమిత్‌షాను వెంటనే బర్తరఫ్ చేయాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి

నవతెలంగాణ-సూర్యాపేట



పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ బద్ధంగా పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికై హోంశాఖ మంత్రిగా రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన అమిత్ షా అంబేద్కర్ పై అహంకార పూరితమైన వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని, ఈ వ్యాఖ్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని, కేంద్రమంత్రి వర్గం నుండి ఆయనను వెంటనే బర్త రఫ్ చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు. పార్లమెంటులో అంబేద్కర్ పై అమిత్‌షా అహంకార పూరిత వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం స్థానిక నల్లాలబావి సెంటర్లో ఆ సంఘం ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. మత అహంకారంతో అంబేద్కర్ ఏమైనా దేవుడా! ఆయనను పదే పదే స్మరించడం కన్నా దేవుడిని స్మరిస్తే స్వర్గానికి వెళతారని అమిత్ షా అంబేద్కర్‌ను అవమానపరిచే విధంగా వ్యాఖ్యానించడం దుర్మార్గమని దుయ్యబట్టారు. అమిత్‌షాను వెంటనే పార్లమెంటరీ సభ్యత్వం రద్దు చేయాలని, కేంద్ర హెూం శాఖ మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని ,దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మాజీ జిల్లా కార్యదర్శి కొలిశెట్టి యాదగిరిరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పిండిగ నాగమణి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు, ఎన్పిఆర్డి జిల్లా అధ్యక్షులు అరవపల్లి లింగయ్య, నాయకులు కృష్ణారెడ్డి, శ్రీలత, విగ్నేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి :భారత రాజ్యాంగ నిర్మాత , భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ని అవమాన పరిచిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలని సామాజిక కులాల ఐక్యవేదిక నాయకులు డాక్టర్ కందుకూరి ప్రవీణ్ డిమాండ్ చేశారు. గురువారం మండలకేంద్రంలో పూలే,అంబేద్కర్ చౌరస్తాలో అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న పార్లమెంటులో అమిత్ షా చేసిన వ్యాఖ్యలు మనువాద అహంకారానికి నిదర్శనం అని, రాజ్యాంగాన్ని అవమానించడమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమ నాయకులు బుషిపాక ఉదయ్‌కుమార్, సంఘపాక రవి, కందుకూరి వెంకన్న, అన్వర్ పాషా, దర్శనం శేఖర్, సిరుపంగి నరేష్, పోతురాజు క్రిష్ణ, పోతురాజు మల్లేష్ , కందుకూరి రాకేష్ , బోండ్ల నవీన్, ఏపూరి శ్రీనివాస్, ఉస్మాన్, వినయ్, నాగరాజు పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షా వ్యాఖ్యలను ఖండించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు


నవతెలంగాణ-మోతే

అంబేద్కర్ని అవమానించిన అమిత్‌షా మనువాదాన్ని ఖండించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ అమిత్ షా మనువాదాన్ని వ్యాఖ్యలను ఖండించాలని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అమిత్‌షా అంబేద్కర్ పట్ల ఆర్ఎస్ఎస్, బీజేపీ అవగాహనము వ్యక్తం చేశారని అట్టడుగు వర్గాల పట్ల ఆయన వైఖరిని చెప్పారన్నారు. ప్రతిపక్ష సభ్యులు పార్లమెంటులో నిరసన తెలపటం హర్షినియమన్నారు. ఈ మతోన్మాద చర్యలను సీపీఐ(ఎం) ఖండిస్తుందన్నారు. దీనికి అమిత్‌షా బి షరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మాటిమాటికి అంబేద్కర్ పేరును స్మరించే బదులు వేరొక దేవుణ్ణి స్మరించుకుంటే బాగుంటుందనటము విడ్డూరంగా ఉందన్నారు. నేటి మనువాద మతోన్మాద ప్రభుత్వంలో రాజ్యాంగ చించిన వ్యక్తిని ప్రభుత్వ రంగ సంస్థలపై దాడి సేటమేనన్నారు ఈ దాడులను ఖండిస్తూ ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని కాపాడాలని కోరారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం

నవతెలంగాణ-మునగాల



రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాలతో, అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం అన్నారు. చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండం అందించారు. అనంతరం నిరసన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల ధర్నాకు పర్మిషన్ ఇస్తున్నట్లే ఇచ్చి నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకొనటం బాధకరమన్నారు. గ్రామపంచాయతీ కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వానికి కార్మికుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గురవమ్మ, గ్రామపంచాయతీ కార్మికులు వై పాపయ్య, వస్త్రం,రాములమ్మ, ముత్తయ్య, బిక్షం, సీఐటీయూ నాయకులు విజయ్ కుమార్, కిన్నెర వెంకన్న, ఎం వెంకన్న, పరశురాములు, రవి, రాజేష్ పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్ల పొట్ట కొడుతున్న సూపర్‌వైజర్

- ఎలాంటి సెలవులు పెట్టకున్నా జీతాలు కటింగ్
- సీడీపీఓ ఆఫీస్ ఎదుట అంగన్వాడీల నిరసన

నవతెలంగాణ-తుంగతుర్తి



తుంగతుర్తిలో అంగన్వాడి కేంద్రాలు అస్తవ్యస్తంగా మారాయి. అంగన్వాడీలను పర్యవేక్షించాల్సిన సూప ర్‌వైజర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న మా జీతాలలో కోత విధించారని ఆవేదన వ్యక్తం చేశారు.మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా తుంగతుర్తి సూపర్‌వైజర్ వ్యవహారం ఉందని అంగన్వాడీ టీచర్లు మండిపడుతున్నారు. గురువారం మండల కేంద్రంలోని సీడీపీఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. తుంగతుర్తి మండల పరిధిలోని బండరామారం, మంచ తండ, సూర్య తండ, దేవుని గుట్ట తండ గ్రామాలలోని అంగన్వాడి సెంటర్ లో పనిచేస్తున్న మేము నవంబర్ నెలలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సర్వేలో సైతం పాల్గొని నిబద్ధతతో విధులు నిర్వహించామన్నారు. అయినప్పటికీ సూపర్‌వైజర్ అనురాధ ఒంటెద్దు పోకడలతో వ్యవహరిస్తూ ఎలాంటి సెలవులు పెట్టకున్నా మా జీతాలలో కోతలు విధించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సూపర్‌వైజర్ వచ్చిన దగ్గర నుండి దళిత ,గిరిజనులు అనే చిన్న చూపు చూస్తూ మాపై ఇలాంటి చర్యలకు పూనుకున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు విచారణ జరిపి మా జీతాలు మాకు ఇప్పించి మాకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

సీడీపీఓ శ్రీజ వివరణ

ఇదే విషయంపై సిడిపిఓ ను వివరణ అడగగా వారికి జీతాలు కట్ అయింది నిజమే. కానీ వారి జీతాలను చేసేది సూపర్‌వైజర్. ఎక్కడ తప్పిదం జరిగిందో పూర్తిస్థాయిలో విచారణ జరిపి వారికి న్యాయం చేస్తాను.

మున్సిపల్ కమిషనర్‌గా వెంకటమణికరణ్

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపల్ కమిషనర్‌గా ఎస్.వెంకట మణికరణ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు చైర్మెన్, వైస్ చైర్మెన్, కౌన్సిలర్లు, సిబ్బంది అందరూ సహకరించాలని కోరారు. అనంతరం మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అందరూ బాధ్యతతో పనిచేయాలని అన్నారు.

డ్రగ్స్ నిర్మూలన పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మునగాల

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో డ్రగ్స్ నిర్మూలన పై అధికారులు పోస్టర్లు బ్యానర్లు రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు మాట్లాడుతూ మాదకద్రవ్యాలు ఎవరూ వాడరాదని, చట్టరీత్యా నేరమన్నారు. తద్వారా వచ్చే ఇబ్బందుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్‌దయాల్, ఐసీడీఎస్ సూపర్వైజర్ సరిత పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

నవతెలంగాణ-కోదాడరూరల్

సీఎం రిలీఫ్ చెక్కులు పేదలకు వరమని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఇర్ల సీతారాం రెడ్డి, దేవాలయ చైర్మెన్ లక్ష్మారెడ్డి, మాజీ చైర్మన్ నారపు రెడ్డిలు అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల పరిధిలోని గణపవరం గ్రామానికి చెందిన అలవాల కనకతార మహిళకు 40 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇర్లా నారపురెడ్డి, కాసాని సత్యం, కొండా నరసింహారావు , ఆతుకూరి రవి, గిరి పాల్గొన్నారు.

సన్నిధానంలో అన్నదానం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని హుజూర్నగర్ రోడ్‌లోని సన్నిధానంలో వివాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన బి నాగేంద్ర అన్నదాతగా వ్యవహరిస్తూ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్వాములు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు

నవతెలంగాణ-కోదాడరూరల్

అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న పివి రావు మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావును, జిల్లా యూత్ అధ్యక్షులు గోపిలను ముందస్తుగా రూరల్ పోలీసులు శుక్రవారం తెల్లవారుజామున అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు. వ్యక్తిగత పుచీకతో మరల వదిలిపెట్టినట్లు వారు తెలిపారు.

కబడ్డీ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శిగా గోపి

నవతెలంగాణ-మోతే

కబడ్డీఅసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శిగా సిరి కొండ గ్రామానికి చెందిన జంపాల గోపి ఎన్నికైనట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట జిల్లా నుండి 2025 జనవరి 12న నిర్వహించే రాష్ట్ర స్థాయిలో కబడ్డీ పోటీలకు జిల్లా క్రీడాకారులుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ తల్లిదండ్రుల గురువుల ప్రోత్సాహం వల ఈ స్థాయికి ఎదిగానలన్నరు. భవిష్యత్తులో అందరూ సహకారాలు అందిస్తే రాష్ట్ర స్థాయిలో కూడా మంచి పేరు తీస్తానని పేర్కొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలన పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ హుజూర్నగర్ సీడీపీఓ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీడీపీఓ వెంకటలక్ష్మి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం వలన కలిగే దుష్పరిణామాలను వివరించారు. పోలీస్ శాఖతోపాటు సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటైన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వారిని జనజీవన స్రవంతిలోకి తీసుకువచ్చి ఎప్పటిలాగే సమాజంలో తమ పనులు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలోఇంచార్జ్ ఎంపీడీవో లావణ్య ఎస్సై ముత్తయ్య పాఠశాల హెచ్ఎం జయశ్రీ ఐసిపిఎస్ సాయి వంశీ శాంతరాజ్యం మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలతో జీవితాలు సర్వనాశనం

నవతెలంగాణ-గరిడేపల్లి

సమాజ ంలో మాదక ద్రవ్యాలు ఎంతో ప్రమాదకరమని వాటిని ఉపయోగించడం వల్ల జీవితాలు సర్వనాశనం అయి పోతాయని మండల వైద్యాధికారి డాక్టర్ నరేష్ తెలిపారు. గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నషాముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల వినియోగాలు, నష్టాల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వాటికి సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాద కద్ర వ్యాలు తీసుకోవడం వలన కలిగే ఇబ్బం దులపై విద్యార్థులకు వివరిం చారు. అనం తరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయిం చారు. పాఠశాల ఆవరణలో మాదకద్రవ్యాలు వాడటం వలన జరిగే నష్టాలను తెలిపే పోస్టర్లను గోడలకు అతికించారు. కార్యక్ర మంలో పాఠశాల హెడ్మాస్టర్ రవీందర్‌రెడ్డి, గరిడేపల్లి పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, పోలీస్ సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్వైజర్ రేవతి, ఆశా వర్కర్లు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నివారణపై అవగాహన

నవతెలంగాణ-చింతలపాలెం

మాదకద్రవ్యాల నివారణ పై విద్యార్థులకు అవగాహన కల్పించారని ఐసిడిసి సరిత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చింతలపాలెం జిల్లా ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు మాదకద్రవ్యాల నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహి ంచారన్నారు. ముఖ్యఅతిథిగా ఎంపీడీవో భూపాల్ రెడ్డి పాల్గొని మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, వాటి నివారణకై విద్యార్థుల నుంచి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం, ఆర్ఐ వాసు, పంచాయతీ కార్యదర్శి నాగుల మీరా, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

'ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అధికారుల అవినీతి'

నవతెలంగాణ-చింతలపాలెం

గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో గ్రామపంచాయతీ అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు మోర్తాల వెంకటరెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతలపాలెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే గత వారం నుండి జరుగుతున్నదని, ఇట్టి సర్వేకి సంబంధించి దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల నుండి అక్రమంగా ఇంటి పన్ను పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ఇంటి పన్ను కడితేనే గవర్నమెంట్ ఇంటి దరఖాస్తులు ఆన్లైన్ చేయమన్నదని, లేకపోతే ఇంటి పన్ను కట్టకపోతే ఇండ్లు ఆన్లైన్ చేయమని చెప్పి వారిని బెదిరించి, వారి వద్ద నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇట్టి ఇంటి పన్నుకు సంబంధించిన ఇంటి పన్ను రసీదు పై ఎటువంటి గ్రామపంచాయతీ ముద్ర లేకుండా, పంచాయతీ కార్యదర్శి సంతకం లేకుండా డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ఇట్టి విషయంపై గ్రామపంచాయతీ అధికారులను ప్రశ్నిస్తే పొంతన లేని సమాధానాలు చెప్తున్నారు. ఇట్టి విషయాన్ని ఎంపీడీవో గారి దృష్టికి తీసుకుని వెళతానంటే ఎంపీడీవోనే పైసలు వసూలు చేయమని చెప్తున్నారని బాధ్యత లేని సమాధానం చెబుతున్నారని వాపోయారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ గిరిధర్ రెడ్డికి సన్మానం

నవతెలంగాణ-నూతనకల్

ఇటీవల తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా ఎన్నికైన తీగల గిరిధర్ రెడ్డిని సేర్ప్ ఐకెపి, సిబ్బంది గురువారం మండల కేంద్రంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాల,తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెర్ప్,ఐకేపీ అధికారులు, ఏపిఎం రమణాకర్, సీసీలు సరస్వతి, ముత్తయ్య అకౌంటెంట్ గీత,ఆపరేటర్ ఉదయ్ కిరణ్‌మండల పిపిసి సీఈఓడి. శైలజ విఓఎలు సత్తయ్య,మమత,సుమలత,పద్మ, భాగ్యలక్ష్మి, శంకర్ పరుశరాములు పాల్గొన్నారు.

సీఎం కప్ పోటీల్లో సుశాంత్ గౌతం ప్రతిభ

నవతెలంగాణ-హుజూర్‌నగర్



ఈనెల 17న సూర్యాపేట జిల్లాలో జరిగిన సీఎం కప్ టోర్నమెంట్ పోటీలో హుజూర్నగర్ పట్టణానికి చెందిన జక్కుల సుశాంత్ గౌతం ప్రతిభ కనబరిచి డబుల్ గోల్డ్ సింగిల్స్ సిల్వర్ పథ కాలు సాధించారు. అండర్ 19 విభా గంలో అభిరామ్ జోడితో జరిగిన పోటీలో గెలిచి ప్రథమ స్థానం సాధించారు 19వ విభాగంలో సింగిల్స్‌లో సిల్వర్ పథకం సాధించి రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ కు రెండు విభాగాలలో ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు రంగారావు జక్కుల సుశాంత్ కోచ్ లల్లు టిల్లు సుశాంత్ అభినందించారు. గత సంవత్సరం జిల్లా స్థాయిలో గెలుపొంది రాష్ట్రస్థాయిలో ఎంపికై ద్వితీయ స్థానం సాధించాడు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శుక్రవారం | డిసెంబర్ 20, 2024 | www.navatelangana.com

పొంచిఉన్న ప్రమాదం !



నవతెలంగాణ-బొమ్మలరామారం

మండల కేంద్రం నుండి చీకటిమామిడి వెళ్ళే ప్రధాన రహదారి మార్గంలో కాజీపేట వాగుపై గల పురాతన కల్వర్టును దాటాలంటే వాహనదారులు ప్రయాణికులకు గుండెల్లో రైలు పరిగెడుతున్నాయి. ఆ కల్వర్టుకు ఇరువైపుల రక్షణగోడ లేకపోవడంతో వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు ఏమాత్రం అటు ఇటు అయినా బ్రిడ్జి కింద నుండి ఉధృతంగా ప్రవహించే వాగులో పడిపోవడమేనని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ దారి ప్రధాన రహదారి కాబట్టి నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం గతంలో కూడా కారు బోల్తా కొట్టిన ప్రాంతం దుస్థితి ఇది. ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేక ఇక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి, ఇంత జరుగుతున్న అధికారులు అక్కడ ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బీ అధికారులు స్పందించి ప్రమాదకరమైన కల్వర్టుల వద్దా పటిష్ఠమైన గోడలు నిర్వహించాలని, బారీ కేడ్స్,హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనాల వేగాన్ని తగ్గించేలా స్పీడ్ బ్రేకర్ వేసి ప్రమాదాలను నివారించేందుకు కృషి చేయాలని వాహనదారులు, సామాన్య ప్రజలు కోరుతున్నారు.

బోనాలతో నిరసన



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

సమగ్ర శిక్ష ఉద్యోగులు తమను పర్మనెంట్ చేయాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి పదవ రజుకు చేరుకోగా, బోనాలతో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు బోనాలెత్తుకొని దీక్షా శిబిరం నుంచి కలెక్టరేట్ ప్రధాన గేట్ ముందు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహిచారు. అక్కడ నుంచి రాయగిరి-యాదగిరిగుట్ట ఆర్చి వద్ద కాసేపు నినాదాలు చెశారు. అక్కడి నుంచి దుర్గామాత ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్ళి అమ్మవారికి బోనాలు సమర్పించారు. సర్వ శిక్షా ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చాలని అమ్మవారికి మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందుకూరి యాదగిరి, జిల్లా కార్యదర్శి తిరుపతి, నాగార్జున, అరుణ, సంధ్యారాణి, కవిత, కృష్ణ, సంజీవ, జెద సరితలు పాల్గొన్నారు.

విద్యార్థులతో పనులు చేయించడం సిగ్గు చేటు



- గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి
- రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

విద్యార్థులతో పనులు చేయించడం సిగ్గు చేటని, విద్యార్థి శివరాత్రి సామెల్‌కు గాయం కావడానికి బాధ్యులైన ప్రిన్సిపాల్ వెంకటేష్‌ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గురుకుల పాఠశాల ఎదుట సీపీఐ(ఎం), సీపీఐ, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, టీఆర్ఎస్వీ, బిజెవైఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. గురుకుల విద్యార్థులపై ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని నినాధాలు చేశారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్పందించాలి గురుకులాని సందర్శించాలి అంటూ ఆందోళనకారులు గురుకుల పాఠశాల ప్రధాన ద్వారం వద్ద నినాదాలు చేశారు. అంతకుముందు ఆందోళనకారులకు పోలీసులకు మధ్య స్వల్ప ఘర్షణ చోటుచేసుకుంది. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుదడియా రాజు,సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి శ్రీనివాసచారి, సీపీఐ నాయకులు దుబ్బాక భాస్కర్, టిఆర్ఎస్వీ మునుగోడు నియోజకవర్గ నాయకులు, బిజెపి నాయకులు దోనూరు వీరారెడ్డి ధర్నాలో మాట్లాడారు. సర్వేల్ గురుకులంలో పూర్తిస్థాయిలో సిబ్బంది లేకపోవడం వలన విద్యార్థులను పనిచేస్తూ ఇబ్బందుల గురి చేస్తున్నారన్నారు. ప్రిన్సిపల్ నిర్లక్ష్యం వల్ల ముగ్గురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారన్నారు. గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. రూ.50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు దోనూరు నర్సిరెడ్డి,సుర్కంటి శ్రీనివాసరెడ్డి,బండ శ్రీశైలం,జిల్లా కమిటీ సభ్యులు మల్లెపల్లి లలిత, మండల కార్యదర్శి దొడ యాదిరెడ్డి,డివైఎఫ్ఐ జిల్లా నాయకులు పల్లె శివకుమార్,ఉప్పలపల్లి బాలకృష్ణ,జిల్లా కమిటీ సభ్యులు గుడ్డేటి సుజిత్ నాయకులు దొంతగోని అమరేందర్, తీగుళ్ల శ్రీనివాస్,సుక్క శ్రీకాంత్,నరేష్, నడికుడి నర్సింహ,విక్రమ్, వికాస్,సుక్క స్వామి,రవి,సిపిఐ నాయకులు కే శ్రీనివాస్, కలకొండ సంజీవ,టిఆర్ఎస్ నాయకులు నర్రి నరసింహ,కట్టెల బక్షం,బిజెపి నాయకులు సురవి రాజు,తదితరులు పాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకుంటాం: చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి

గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందిస్తామనీ, అపోలో ఆసుపత్రికి తరలించామన్నారు. విచారణ అధికారి నియమించాం. బాధ్యులను సస్పెండ్ చేస్తామన్నారు. సర్వేలు గురుకులంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన కారులు ఆందోళనను విరమించారు.

స్పంధించిన కలెక్టర్.. ప్రిన్సిపాల్ సస్పెండ్

సంస్థనారాయణపూర్ సర్వేల్ గురుకుల గురుకుల పాఠశాలలో 8వ తరగతి విద్యార్థి శామ్యూల్ గాయాలకు పర్యవేక్షణలోపం కారణమంటూ పాటశాల ప్రిన్సిపాల్ వెంకటేశమ్‌ను సస్పెండ్ చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రభుత్వ విప్‌కు ఇరుముడి కార్యక్రమ ఆహ్వానం



నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం చోల్లేరు గురువారం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు చోల్లేరు గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమం ఆహ్వానమును అందజేశారు. ఈ కార్యక్రమం డిసెంబర్ 22న హనుమాన్ టెంపుల్‌లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈదులకంటి బాబు, బోడ శివకుమార్, నీరటి నరేష్, దొంతి సారం నవీన్, సీసా జాంగిర్, బోల్లెపెల్లి చరణ్, గవ్వల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుండానే స్పాన్సర్‌షిప్

- ప్రతి సంవత్సరం పేపర్ ప్రకటన ఇవ్వాలి
- జిల్లాకు రూ.27.60 లక్షలు మంజూరు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

తల్లిదండ్రులేని పిల్లలను, తల్లి లేదా తండ్రి లేని పిల్లలు, పిల్లలను పోషించలేని కుటుంబాలు ఉంటే 18 సంవత్సరాల లోపు స్పాన్సర్షిప్ అనే కార్యక్రమం ద్వారా ప్రభుత్వం వారికి నెలకు రూ.4000 ప్రోత్సాహం అందజేస్తుంది. కానీ స్పాన్సర్షిప్‌పై అవగాహన కల్పించాల్సిన అధికారులు నిబంధనలు పాటించకుండా, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే బహిరంగ ఆరోపణలు ఉన్నాయి.

స్పాన్సర్షిప్ ఉద్దేశం ఇలా..

బాలల పరిరక్షణ విభాగం, మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రక్షణ, సంరక్షణ అవసరమైన బాలలు సామాజికంగా సాంస్కృతికంగా కుటుంబ వాతావరణంలో ఉండి విద్యను పొందలేని బాలల కోసం బాలల న్యాయ చట్టం 2015 సెక్షన్ 2(58) ప్రకారం పిల్లలకు నెలకు ప్రతి చైల్డ్ కు 4000 రూపాయల చొప్పున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కలిసి ఆర్థిక సహాయం చేయడం జరుగుతుంది. ప్రస్తుతం మన రాష్ట్రంలో ప్రభుత్వం నుండి మాత్రమే పిల్లలకు స్పాన్సర్షిప్ అను స్కీం ద్వారా ఆర్థిక చేయూత అందించడం జరుగుతుంది.

స్పాన్సర్‌షిప్‌కు రాష్ట్ర ప్రభుత్వ గైడ్‌లైన్స్..

కోవిడ్ కారణంగా అనాథలైన బాలలకు మొదటి ప్రాధాన్యత, అనాథ బాలలు వారి రక్త సంబంధీకులు లేదా సమీప బంధువుల వద్ద పెరుగుతున్న వారికి, పిల్లల ఇద్దరూ తల్లిదండ్రులు ప్రాణాంతక దీర్ఘకాలిక రోగులై ఉండి ఆర్థికంగా లేని కుటుంబాలకు స్పాన్సర్షిప్‌కు అర్హులు, రక్షణ సంరక్షణ అవసరమైన బాలలు బాలల న్యాయ చట్టం ప్రకారం బాల్య వివాహ బాధితులు బాల కార్మికులు అక్రమ రవాణాకు గురైన వారు, హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు వీధి బాలలు, భర్త చనిపోయి లేదా విడిపోయి లేదా వదిలేయబడిన మహిళ యొక్క పిల్లలు అర్హులు అయితే బాలలు ఏదేని ప్రభుత్వ స్కీం ద్వారా ఆర్థిక సహాయం పొందుతున్నట్లయితే అట్టిబాలలు అనహరువులు. ప్రభుత్వ వసతి గృహాలు లేదా చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్లో చదివేవారు అనర్హులు. ఒక కుటుంబంలో ఇద్దరి కంటే ఎక్కువ బాలలకు ఇవ్వరాదు. పల్లెలో నివసిస్తున్న వారి తలసరి ఆదాయం రూ.72 వేలు అదేవిధంగా పట్టణాలలో అయితే రూ.96 వేలకు ఆదాయం మించరాదు.



స్పాన్సర్ షిప్ కు దరఖాస్తు విధానం..

స్పాన్సర్ షిప్పుకు అర్హులైన వారి నుండి మహిళాశిశు సంక్షేమ శాఖ నుండి పబ్లిక్ నోటీసు ద్వారా అందరికీ తెలియపరిచి అప్లికేషన్స్ తీసుకోవాలి. అప్లికేషన్ తీసుకున్న తర్వాత జిల్లా బాలల పరిరక్షణ సిబ్బంది అప్లికేషన్‌కు, డిడబ్ల్యూడిఓ, సిడిపిఓ ద్వారా విచారణ జరిపించి, ఎస్ఎఫ్‌సిఎ కమిటీ అప్రూవల్ ద్వారా 15 రోజులలో పరిశీలించి కలెక్టర్‌కు పంపుతారు. అనంతరం లబ్ధిదారులను ఎంపిక చేస్తారు.


జిల్లాలో 131 మంది లబ్ధిదారులు..

యాదాద్రి భువనగిరి జిల్లాలో గత సంవత్సరం 131 మందికి స్పాన్సర్షిప్ ఇస్తున్నారు. అయితే వీరిని 2020- 2021 సంవత్సరంలో పేపర్ ప్రకటన ద్వారా ఎంపిక చేశారు. వారిని అలాగే కొనసాగిస్తున్నారు. వీరికి నెలకు 4000 రూపాయలు డిబిటి ఫామ్ ద్వారా డైరెక్ట్ అకౌంట్లో డబ్బులు జమవుతున్నాయి.

ఇందులో 18 సంవత్సరాల దాటిన వారు ఉన్నారా లేదా అని పరిశీలించాల్సి ఉంది. ప్రతి సంవత్సరం పేపర్ ప్రకటన ఇవ్వాల్సి ఉంది. లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రస్తుతం ఎలాంటి దరఖాస్తులను లబ్ధిదారుల నుండి కోరకుండా వారికి తెలిసిన వారి నుండి దరఖాస్తులను తీసుకొని ఎంపిక చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

గతంలో లబ్ది పొందిన, లబ్ధిదారులను గుర్తించడంలో జిల్లా అధికారులు విఫలమయ్యారు అనే విమర్శలు ఉన్నాయి. నిజానికి ప్రతి నెల స్పాన్సర్షిప్ పొందుతున్న లబ్ధిదారులను జిల్లా బాలల పరిరక్షణ విభాగానికి చెందిన సంబంధిత అధికారి పాలోపు చేయించి కమిటీ ముందు రిపోర్టు ఉంచాల్సి ఉంటుంది. ఈ విషయంలో ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ పూర్తి విచారణ చేయించి సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారికి ఆర్థిక సహాయం అందిస్తే ప్రభుత్వ లక్ష్యం నెరవేరనుంది.

జిల్లాకు రూ.27 లక్షల 60వేలు మంజూరు



యాదాద్రి భువనగిరి జిల్లాకు రూ.27 లక్షల 60వేలు మంజూరు అయ్యాయని డీడబ్ల్యుడీఓ నరసింహారావు తెలిపారు. 131 మంది లబ్ధిదారులకు నెలకు రూ.4000 చొప్పున అందజేయనున్నట్లు తెలిపారు. ఎవరైనా అనర్హులు ఉంటే గుర్తించేందుకు స్క్రుటీని చేస్తున్నట్లు తెలిపారు.

మైసయ్య ఆకస్మిక మృతి బాధాకరం

సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



సీపీఐ(ఎం) సభ్యులు సురివి మైసయ్య ఆకస్మిక మృతి బాధాకరమని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అల్లం దేవి చెరువు గ్రామంలో మైసయ్య మృత దేహముపై ఎర్ర జెండా కప్పి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. సురివి మైసయ్య 40 ఏండ్ల నుండి పార్టీలో సభ్యునిగా ఉంటూ పార్టీ ఇచ్చిన అన్ని కార్యక్రమాలు ముందుండి పనిచేసేవారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు జెనిగల నరసింహ, మండల కమిటీ సభ్యులు గుండు జంగయ్య, దోనూరు నిర్మల, అల్లం దేవి చెరువు ఒకటవ శాఖ కార్యదర్శి గంగాదేవి బిక్షపతి, రెండో శాఖ కార్యదర్శి గుండు లింగ స్వామి, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పలపల్లి బాలకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు గుండు వెంకటయ్య, గుండు దశరథ, సురివి రామాంజనేయ, జెనిగల యాదయ్య, సురివి చిన్న జంగయ్య, సురివి శంకరయ్య, గుండు పెద్ద జంగయ్య, సురివి వెంకటేష్ పాల్గొన్నారు.

చలో రాజ్ భవన్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్



నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

అదానీపై జేపీసి విచారణ, మణిపూర్‌లో శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో మోదీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో చలో రాజ్‌భవన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రుల తో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి విజయవతం చేశారు.

హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయం నందు అధ్యక్షులు శ్రీ దిడ్డి సత్యం ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆడేపు లక్ష్మీ నారాయణ, పులగం భిక్షపతి, దొంత లక్ష్మణ్, గుండేటి రాములు, బాల్నర్సయ, వంగారి లక్ష్మీనారాయణ, రేగొండ రాజ్కుమార్, బచ్చు నరేందర్, ఆడేపూ రాజు, పాండు, మార్కండేయ, రమేష్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ మహిళా శక్తి పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా కలెక్టర్ హనుమంతరావు



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఇందిరమ్మ మహిళా శక్తి పథకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ వారు "ఇందిరమ్మ మహిళా శక్తి పథకం" ద్వార మైనారిటీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్ లు అందించనున్నట్లు డిసెంబర్ 31 నుంచి మైనార్టీ మహిళలు అనగా ముస్లిం, సిక్కులు, బౌద్దులు, జైనులు, పార్సి చెందిన వారు ఆన్లైన్ TGOBMMS web: tgobmms.cgg.gov.in ద్వార దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకునేవారు నిరుపేద, నిరాశ్రయులు, వితంతువు, విడాకులు అయిన మహిళలు, అనాధ, ఒంటరి మహిళలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు, తెల్ల రేషన్ కార్డు / ఆహారభద్రత కార్డ్ , లేనియెడల గ్రామీణ ప్రాంతం వారికి 1.50 లక్షలు, పట్టణ ప్రాంతం వారికీ 2.00 మించకుండ ఆదాయ ధృవపత్రం ఉండాలనారు.ఆధార్ కార్డు (నివాస ధృవీకరణ), వయస్సు 18 సం. నుండి 55 సంవత్సరాలు (వయసు ధృవీకరణ కొరకు ఓటర్ ఐడి కార్డ్, ఆధార్ కార్డ్), తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ ద్వార నేర్చుకున్న టైలరింగ్ సర్టిఫికేట్ (ఐచ్ఛికం, ఆప్షనల్) కనీసం 5వ తరగతి విద్య అర్హత కలిగి ఉండాలని అన్నారు. అభ్యర్థి సెల్ఫ్ డిక్లరేషన్ (గడిచిన 5 సంవత్సరాల కాలములో తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఎటువంటి ఆర్థిక మరియు వస్తువు లబ్ది పొందలేదని డిక్లరేషన్ ఇవ్వాలన్నారు. ఆన్ లైన్ దరఖాస్తు తో పాటు పైన పేర్కొనబడిన ధ్రువ పత్రాలను జత చేసి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయములో అందజేయాలని, పూర్తి వివరాలకు 9505640004 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

కార్మిక శాఖ మంత్రిని నియమించాలి



- సీడబ్ల్యూఎఫ్ఐ, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ కోటం రాజు

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ ప్రభుత్వం నేటికీ కార్మిక శాఖకు మంత్రిని నియమించాలని కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకరం కోటంరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం కూరెళ్ల నర్సింహ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కోటం రాజు మాట్లాడుతూ తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడిచిన నేటికీ కార్మిక శాఖకు మంత్రిని ప్రభుత్వం కేటాయించకుండా కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని కూడా నేటికి ప్రభుత్వం నియమించలేదని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రతి ఒక్కరికి బైకులు అందిస్తామని మేడే సాక్షిగా గత ప్రభుత్వం ప్రకటించదని నేటికీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు.కార్మికుల ఆరోగ్య పరీక్షల పేరుతో రాష్ట్రంలో రూ.273 కోట్ల సంక్షేమం నిధి దుర్వినియోగం జరిగిందని విమర్శించారు. కార్మికుల ప్రమాద భీమాను ఆరు లక్షల నుండి 10 పది లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం, భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ గొరిగె సోములు, జిల్లా ఉపాధ్యక్షులు కూరెళ్ల నర్సింహ, తూటి వెంకటేష్, సహాయ కార్యదర్శి కళకుంట్ల శివకుమార్, జిల్లా కోశాధికారి గాదె కృష్ణ, జిల్లా కమిటి సభ్యులు వంగాల మారయ్య, జంపాల మహేష్, జిల్లా నాయకులు గడ్డమీది నర్సింహ, శ్రీను, గుణమోని కృష్ణ, కృష్ణ పాల్గొన్నారు.

జాతీయస్థాయికి ఎంపికైన క్రీడాకారిణి పేరు మార్పు ?

- కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న తల్లిదండ్రులు
- పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్‌నారాయణపురం మండలంలోని గుజ్జ గ్రామానికి చెందిన క్రీడాకారని పి వైష్ణవి జాతీయ స్థాయి కబడ్డీ క్రీడలకు ఎంపిక కాగా ఈనె 12న ఎంపికైనట్లు మునుగోడు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ధ్రువీకరణ పత్రం అందజేశారు.

గుజ్జ గ్రామానికి చెందిన వైష్ణవి చిన్ననాటి నుంచి కబడ్డీపై ఆసక్తి ఉండడంతో క్రీడలలో రాణిస్తూ మండల స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, తిరుమలగిరి సాగర్‌లో నిర్వహించిన జిల్లా స్థాయిలోను సత్తా చాటింది. 68వ రాష్ట్రస్థాయి క్రీడోత్సవ పోటీలు యాదాద్రి భువనగిరి జిల్లాలోని తుర్కపల్లి మండలంలో నిర్వహించిన పోటీలలో గెలిచి జాతీయ స్థాయికి ఎంపికైంది. ఆ జాతీయస్థాయి పోటీలలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ చేతుల మీదుగా బహుమతిని సైతం అందుకుంది. కానీ జాతీయస్థాయి పోటీలో పాల్గొనడానికి వెళ్తే అందులో ఆమె పేరు లేకపోవడంతో ఆ క్రీడాకారిణి కన్నీరు మున్నీరయింది. కాగా పి వైష్ణవి ఎంపిక కాదా అదే పేరుతో ఉన్న జి వైష్ణవి అనే అమ్మాయి పేరు పెట్టి క్రీడల్లో పాల్గొనకుండా చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై జిల్లా అధికారులు దృష్టి సాధించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కాగా ఈ విషయంపై యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. జిల్లా క్రీడల అధికారికి వినతి పత్రం అందజేసినట్లు ఈ విషయంపై అధికారులు పట్టించుకోవడంలేదని బాధితురాలి తల్లిదండ్రులు ఆరోపించారు.

నా కూతురికి అన్యాయం జరిగింది: గోపాల్

జాతీయ స్థాయి కబడ్డీ క్రీడా పోటీలకు ఎంపికై, ఎమ్మెల్సీ చేతుల మీదుగా బహుమతి పొంది, జాతీయస్థాయిలో ఆడడానికి వెళ్తే మాత్రం తన కూతురు పేరు లేదని, తన కూతురికి ఆ పాఠశాలకు సంబంధించిన క్రీడల శాఖ అధికారి అన్యాయం చేశారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిజనిజాలు తెలుసుకోవడానికి వెంటనే కమిటీని ఏర్పాటు చేసి, పేరు మార్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

దశాబ్దాల కల నెరవేరింది: ఎమ్మెల్యే కుంభం



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి నియోజకవర్గంలో పాటు ఆలేరు మునుగోడు నకిరేకల్ తుంగతుర్తి నియోజకవర్గాల రైతాంగానికి మేలు జరిగే బునాది గాని, పిలాయి పల్లి, కాలువ ధర్మారెడ్డి కాలువలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2069 కోట్లు మంజూరు చేయడంతో ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కల నెరవేరిందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సంతోషం వ్యక్తపరిచారు. గురువారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన చర్చలో పాల్గొని మాట్లాడారు. నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కాలంలో ఈ చిన్న నీటిపారుదలకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో తర్వాత వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. సుమారు 40 శాతం పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు రాని పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చిన తర్వాత కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అందరూ కలిసి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఈ ప్రాంత కాలువల గురించి వారి దృష్టికి తీసుకెళ్లామన్నారు. రేవంత్ రెడ్డి సూచన మేరకు ఉత్తంకుమార్ రెడ్డి భువనగిరి నియోజకవర్గానికి వచ్చి ఇంజనీర్లు ఇతర అధికారులతో కలిసి ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి కావలసిన అంశాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారని తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి భట్టి విక్రమార్కులు ఉత్తంకుమార్ రెడ్డి ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి పెట్టి నిధుల కేటాయింపు పై జీవో తీసుకురావడం జరిగిందన్నారు. నిధులను మంజూరు చేయడం సంతోషకరమన్నారు ఈ కాలువ ఎంత సమయంలో పూర్తి చేస్తారో తెలపాలని కోరారు. బస్వాపురం ప్రాజెక్టు పూర్తి చేయాలని కోరారు. భూనిర్వాసితులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించి ఆర్అండ్ ఆర్ ప్రాజెక్టు కింద నిధులు కేటాయిస్తే అక్కడి ప్రజలు ఆ స్థలాలను ఖాళీ చేస్తారని తెలిపారు. దీంతో సుమారు రూపాయలు రెండు వేల కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు అందుబాటులోకి వచ్చి ఈ ప్రాంతం సస్యశ్యామలమవుతుందన్నారు. వరంగల్ హైవే క్రాసింగ్ నల్లగొండ హైవే క్రాసింగ్ డిస్ట్రిబ్యూటరి కెనాల్స్, డిస్ట్రిబ్యూటరీ కెనాలను పూర్తి చేయాలన్నారు. నూతన ప్రాజెక్టులు బదులు పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను అతి తక్కువ డబ్బులతో పూర్తి చేసి ప్రజలకు మేలు జరిగే విధంగా కృషి చేయాలని కోరారు.

నూరు శాతం ఫలితాలకు కృషి చేయాలి

- ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి సి.రమణి



నవతెలంగాణ-మోత్కూర్

ఇంటర్మీడియట్లో నూరు శాతం ఫలితాలు సాధించేందుకు అధ్యాపకులు కృషి చేయాలని, జిల్లా ఇంటర్మీడియట్ విద్య నోడల్ అధికారి సి.రమణి అన్నారు. గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మోత్కూరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లో విద్యాబోధన విషయమై విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. అనంతరం వృత్తివిద్య విద్యార్థుల ఆంది జాబ్ ట్రైనింగ్ నిర్వహిస్తున్న కేంద్రాలు సందర్శించిన ప్రిన్సిపాల్ జి ప్రభజస్టిస్ అధ్యక్షతన అధ్యాపకులతో నిర్వహించిన సమావేశంలో నూరు శాతం ఫలితాలకు సూచనలు సలహాలు అందజేశారు. ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ ఆదేశాల మేరకు విద్యార్థులలో ధైర్యం విశ్వాసం పెంపొందించేందుకు వారిలో ఉండే భయాలను అపోహలను తొలగించేందుకు హార్ట్ ఫుల్ నెస్ ఎక్స్పీరియన్స్ లైఫ్ పొటెన్షియల్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బ్రదర్ రవీందర్ బ్రదర్ మునిందర్లు విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందజేశారు అలాగే రాష్ట్రీయ బాల స్వస్తియ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రామన్నపేట మొబైల్ టీం వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు పలు సూచనలు సలహాలు అందజేశారు. అవసరమైన విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేశారు.

జనవరి 1 నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా పేరు మార్పు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

వరంగల్ కేంద్రంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పలు జిల్లాల్లో సేవలందిస్తున్న ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంక్(ఏపీజీవీబీ)కు సంబంధించి తెలంగాణలోని బ్రాంచులన్నీ తెలంగాణ గ్రామీణ బ్యాంకు(టీజీబీ)లో విలీనం కానున్నాయని భువనగిరి ప్రాంతీయ రీజినల్ మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. జనవరి 1నుంచి తెలంగాణలోని ఏపీజీవీబీ బ్రాంచులన్నీ తెలంగాణ గ్రామీణ బ్యాంకు పేరుతోనే సేవలందించనున్నాయని, ఇందుకోసం ఏపీజీవీబీ బ్యాంకు బోర్డులను తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మార్చబోతున్నట్లు, ఈ నెల 28 నుంచి 31వరకు తెలంగాణలో ఏపీజీవీబీ సేవలు నిలిచిపోనున్నాయనారు. ఏటీఎంలు, ఆన్‌లైన్ నగదు లావాదేవీలతో పాటు ఇతర బ్యాంకు కార్యకలాపాలు పూర్తిగా స్తంభించనున్నాయని, జనవరి 1నుంచి బ్యాంకు పాస్‌పుస్తకాలు, వోచర్లు, డీడీలు, చెక్కు పుస్తకాలను తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పేరుతోనే జారీ చేస్తామని తెలిపారు. ఇప్పటివరకు కొన్ని జిల్లాలకే పరిమితమైన ఈ బ్యాంకు బ్రాంచులను తెలంగాణ రాష్ట్రమంతా విస్తరించనున్నట్లు తెలిపారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-వలిగొండ రూరల్

అక్రమంగా నిల్వ చేసిన పీడీఎస్ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులు పట్టుకున్న ఘటన మండలంలోని టేకులసోమారంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని టేకులసోమారం కు చెందిన కోడితాల వెంకటేష్ అక్రమంగా పీడీఎస్ బియ్యం నిల్వచేసినట్లు తెలిసిన విశ్వసనీయ సమాచారం మేరకు సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ బాలమణి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి 31 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేసి స్థానిక పోలీసులకు స్వాధీన పరిచారు.

4
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | డిసెంబర్ 20, 2024 | www.navatelangana.com

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు దండు మల్కాపురం బాలికలు



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

భువనగిరిలో గురువారం హోరా హోరిగా జరిగిన జిల్లా స్థాయి సీఎంకప్ ఫూట్ బాల్ పోటీలలో చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు రెండవ స్థానంలో నిలిచారు. మల్కాపూర్ కు చెందిన మేఘన, నిత్య, చందన, మెకాశ. చిన్న కొండూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బాలికలు శ్రీవాణి, మహాలక్ష్మి స్టేట్ లెవెల్‌కు సెలెక్ట్ అయ్యారు. ఈ నెల 27నుండి 30 వరకు హైదరాబాదులో జరగబోయే సీఎంకప్ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటున్నారని మల్కాపురం జిల్లా పరిషత్ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ భావన తెలిపారు. సెలెక్ట్ అయిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహారెడ్డి అభినందించారు.

'కాలువలకు నిధులు మంజూరు హర్షణీయం'



నవతెలంగాణ-రామన్నపేట

ధర్మారెడ్డిపల్లి, పిలాయిపల్లి కాల్వల నిర్మాణానికి, ఆధునికీకరణకు స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం చొరవతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.210 కోట్లు మంజూరు చేయడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి అన్నారు. గురువారం సుభాష్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటాలకు రైతులు ఆలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు జమీరోద్దీన్, కాంగ్రెస్ నాయకులు జినుకల ప్రభాకర్, బత్తుల నవీన్‌కుమార్, మొహమ్మద్ నాసర్, రామిణి రమేష్, జేల్లా వెంకటేశం, కోట సుధాకర్, మోటే రమేష్, మొహమ్మద్ అక్రం, బొడ్డు శంకరయ్య, కొమ్ము శేఖర్, లవణం సాయి, మహమ్మద్ అజార్ తదితరులు ఉన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

నవతెలంగాణ-క్లాక్‌టవర్

అక్రమ అరెస్టులతో, నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని గ్రామపంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని సీఐటీయూ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నల్ల గుడ్డతో మంగళవారం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసంచలో హైదరాబాద్ బయలుదేరిన కార్మికులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ గ్రామపంచాయతీ కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోసంశాంతియుతంగా ధర్నా చేయడానికి చలో హైదరాబాద్ ఇందిరా పార్కు వెళుతున్న కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడం కార్మికుల పట్ల ప్రజా పాలనలో ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని అన్నారు. ఈ నెల 27, 28వ తేదీలలో టోకెన్ సమ్మె



నిర్వహించబోతున్నారని అప్పటికీ కూడా కార్మికుల సమస్యల పరిష్కరించకపోతే నిరవధిక సమ్మెలోకి వెళ్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఇరిగి ఎల్లేష్, వడ్డగాని యాదయ్య, పోలే నాగమణి, బక్కతోళ్ళ రేణుక, పెరిక కళావతి,పొట్టపంగి సైదులు, ఈశ్వర్ కుమార్, పోలే బిక్షమయ్య, పుట్ట రాంబాబు, ఎల్లయ్య, భాస్కర్, సుధాకర్, భాగ్యమ్మ, ఉపేందర్, సైదమ్మ, పాండు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూరు : గ్రామ పంచాయతీ కార్మికులు సమస్యల ను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన ఇందిరాపార్కు ధర్నాను ప్రభుత్వ అడ్డకోవడం సరికాదని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి పోన్న అంజయ్య అన్నారు. నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం గ్రామ పంచాయతీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహిస్తుందని, కార్మికుల నిరసనను అణిచివేయాలని చూస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన కార్యవర్గ సభ్యులు పి. వెంకన్న, జి. వెంకటయ్య, రామలింగయ్య, బి లింగయ్య, ఊట్కూరి మల్లికార్జున్, గద్దపాటి రవి, అంజయ్య, ఇదయ్య, లక్ష్మి, సలోమి, జానయ్య, బుచ్చమ్మ, లింగమ్మ, ఎల్లమ్మ, పార్వతమ్మ, పూలమ్మ పాల్గొన్నారు.

దేశానికి కమ్యూనిస్టులే దిక్సూచి

మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

దేశాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని సీపీఐ దిక్సూచిగా ఉన్నదని ఆపార్టీ జాతీయ సమితి సభ్యులు పల్ల వెంకటరెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో పార్టీ కార్యవర్గ సమావేశం ఏశాల అశోక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ 100 ఏండ్లు పూర్తవుతున్న సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంలో గొప్ప బహిరంగ సభ నిర్వహించుటకు సన్నాహాలు జరుగుతున్నాయని వేలాదిమంది కష్టజీవుల సమీకరణతో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ భూములు లేని నిరుపేదలకు దేశంలో భూ పోరాటాలు నిర్వహించి లక్షల ఎకరాలు నిరుపేదలకు పంపిణీ చేసిన ఘనత కమ్యూనిస్టుపార్టీ దేనన్నారు. నల్లగొండలో జరిగే బహిరంగ సభ పిలుపునిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర నాయకులు ఉజ్జిని రత్నాకరరావు సహాయ కార్యదర్శిలు యానాల దామోదర్ రెడ్డి బోలగాని సత్యనారాయణ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, బచ్చనగోని గాలయ్య, బోడ సుదర్శన్, చెక్క వెంకటేష్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని కొంపెల్లి గ్రామానికి చెందిన వీరమల్ల సర్వయ్య గత కొన్ని రోజుల క్రితం అనారోగ్య సమస్యతో హాస్పటల్లో చికిత్స పొందిన కుటుంబానికి అండగా ఉండేందుకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను గురువారం ఆలయ కమిటీ చైర్మన్ వెదిరే విజేందరెడ్డి లబ్దిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జల వెంకన్న యధవ్, గ్రామ శాఖ అధ్యక్షులు దాం యాదయ్య, జీడిమెట్ల వెంకటయ్య, బోయపర్తి లింగయ్య, మొగుదాల పెంటయ్య,బాజా మనోజ్ తదితరులు ఉన్నారు.

బయో సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో ఎన్నారం విద్యార్థిని రాష్ట్ర స్థాయికి ఎంపిక

నవతెలంగాణ-రామన్నపేట

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి బయో సైన్స్ టాలెంట్ టెస్ట్ పరీక్షల్లో రామన్నపేట మండలం ఎన్నారం గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని బండమీది సిరి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రత్నమాల తెలిపారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా విద్యాధికారి సత్యనారాయణ అభినందనలతో పాటు ప్రశంసాపత్రం, షీల్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా రత్నమాల మాట్లాడుతూ జిల్లా స్థాయిలో నిర్వహించిన బయో సైన్స్ టాలెంట్ పరీక్షలో 12 మండలాల విద్యార్థులతో పోటీ పడి ద్వితీయ స్థానం పొందన్నారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్ నీలం శేఖర్, ఎమ్ఎస్ఓ శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జంగమ్మ, ఉపాధ్యాయులు జహీంగిర్, జగదీశ్వర చారి, విష్ణు, విజయ ప్రతాప్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు సహకరించాలి

నవతెలంగాణ-కేతపల్లి

మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు ప్రజలు తమ దరఖాస్తులకు సంబంధించిన ధ్రువీకరణ ప్రతులను అందుబాటులో ఉంచుకొని అధికారులకు సహకరించాలనిఎంపీడీవో బి శ్రీనివాస్‌రావు చెప్పారు. గురువారం ఉప్పలపాడు కొప్పోలు, తుంగతుర్తి, కొండకిందిగూడెం బండపాలెం, చెరుకుపల్లి, గ్రామ పంచాయతీలలో సర్వేను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల సర్వే అన్ని జీపిలలో పంచాయతీ కార్యదర్శులు, టిఏలతో నిర్వహిస్తున్నామన్నారు. దరఖాస్తుదారులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఇంటి పన్ను రశీదు, స్థలం డాక్యుమెంట్ ప్రతి దగ్గర ఉంచుకొని పంచాయతీ కార్యదర్శులకు సహకరించాలని కోరారు. మొత్తం మండలంలో 10504 దరఖాస్తులు ఇందిరమ్మ ఇండ్ల కొరకు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకొనడం జరిగిందని చెప్పారు. ఇందులో ఇప్పటివరకు 1560 సర్వే పూర్తి చేశామన్నారు.

ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించాలన్నదే రాజన్న లక్ష్యం

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి నో వోల్టేజ్ సమస్యను పరిష్కరించి నాణ్యమైన విద్యుత్ అందించాలనేదే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్యమని కొంపెల్లి మాజీ సర్పంచ్ జాల వెంకన్న యాదవ్ , దేవాలయ కమిటీ చైర్మన్ వెదిరే విజేందర్ రెడ్డి అన్నారు. గురువారం కొంపెల్లి గ్రామంలో లో వోల్టేజ్ సమస్యతో ఇబ్బందులకు గురవుతున్న ప్రజల సమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే చొరవతో శివాలయం వద్ద నూతన ట్రాన్స్ఫారంను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండ్ల తరబడి నుండి నాణ్యమైన విద్యుత్ అందక ఇబ్బందుపడ్డ ప్రజల సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మక్కెన అప్పారావు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బోయపర్తి లింగయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దాం యాదయ్య, జీడిమడ్ల రామలింగయ్య, వీరమల్ల అశోక్, జాల రాములు, ఎడ్ల శ్రీశైలం, కుమార్, శంకర్ తదితరులు ఉన్నారు.

సుశీలా గోపలన్ వర్థంతి

నవతెలంగాస-చిట్యాల

ఐద్వా జాతీయ నాయకురాలు సుశీల గోపాలన్ మహిళా హక్కుల కోసం కడవరకు పోరాడారని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ అన్నారు. పట్టణ కేంద్రంలోని ఇందిరా నగర్ కాలనీ లో సుశీల గోపాలన్ వర్థంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.పేద ప్రజల కోసం నిరంతరం పని చేసిన సుశీల గోపాలన్ ను సేవలను మహిళలు, విద్యార్థినీలు మరువకూడదన్నారు. .ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు పి గీత, లక్ష్మి, యాదమ్మ,మంగ, సుజాత, అంజమ్మ, వరలక్ష్మి, జయమ్మ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

తెలంగాణ పబ్లిక్ , ప్రయివేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఎం. రాంబాబు

నవతెలంగాణ-సూర్యాపేట



అసంఘటిత రంగం లో పనిచేస్తున్న లారీ, ఆటో, ట్రాక్టర్, కార్, గూడ్స్, మొదలైన కార్మికులందరికి సామాజిక సంక్షేమ బోర్డు ఏర్పాటు కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని తెలంగాణ పబ్లిక్, ప్రయివేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఎం. రాంబాబు. డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సీఐటీయూ కార్యాలయం లో సట్టు యాదగిరి అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వస్తువులను ఒక చోటునుండి మరొక చోటుకు చేరవేయటంలో గాని, ప్రజలను వారి గమ్య స్థానాలకు తీసుకొని పోవటములో రవాణా రంగ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ట్రాన్స్ పోర్ట్ కార్మికులు ప్రభుత్వాల నుండి ఎలాంటి ప్రయోజనం పొందడం లేదన్నారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వల్లఆటో కార్మికులు ఆదాయం కోల్పోయారని పేర్కొన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి పోవటం వలన కుటుంబాలను పోషించుకోలేక, ఫైనాన్స్ చెల్లించ లేక, ఫైనాన్స్ వారి వేధింపులు భరించ లేక ఆటో కార్మికులు ఆత్మహత్య లకు పాల్పాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం సవరించిన లేబర్ కోడ్స్ ను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు ఆటో కార్మికులకు సంవత్సరానికి పన్నెండు వేలు ఇవ్వాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.. ఈ సమావేశంలో జిల్లా నాయకులు వి. సాయి కుమార్, బచ్చలకూరి స్వరాజ్యం, వట్టె యర్రయ్య, నీలా రామ్మూర్తి, జూలకంటి కిషోర్ కుమార్,వజ్జే సైదయ్య తదితరులు పాలొన్నారు.

పాఠశాల బెంచీలు విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సిరిపురం ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో దాతలు అందించిన డెస్క్ బెంచీలు అమ్మిన ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవిపై విచారణ జరిపి చర్య తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ మండల కమిటి ఆధ్వర్యంలో గురువారం పాఠశాలను సందర్శించి, అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో గతంలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో గ్రామ పెద్దలు, దాతల సహకారంతో డెస్కు బెంచీలు అందించారని, ఆ బెంచ్‌లు ఇప్పుడు తక్కువగా ఉన్నాయని ఆయన అన్నారు. స్టోర్ రూంలో ఉండగా ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, అమ్మ ఆదర్శ కమిటీకి, తోటి ఉపాధ్యాయులకు, గ్రామస్తులకు తెలియకుండా విక్రయించారని ఆరోపించారు. దీనిపై చర్యలు తీసుకోకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తల్లిదండ్రులతో ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు మేకల శివ కుమార్, నరేష్, బత్తిని సందీప్ తదితరులు ఉన్నారు.

త్యాగాల చరిత్ర కమ్యూనిస్టులది



సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

నవతెలంగాణ-మునుగోడు

పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు నిర్వహించిన చరిత్ర సీపీఐదని ఆ పార్టీజిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు గురువారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం, రాజ్యాంగ పరిరక్షణ ,లౌకిక తత్వం, సమానత్వం కోసం అసమాన త్యాగాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టులదని గుర్తు చేశారు .1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఏర్పడిన సిపిఐ 100 వసంతాల సందర్భంగా డిసెంబర్ 30న నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురిజా రామచంద్రం, బొలుగురి నరసింహ, తీర్పారి వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీనివాసు , మాజీ జెడ్పిటిసి గోస్కొండ లింగయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి , బిలాలు , మండల సహాయ కార్యదర్శులు బండమీది యాదయ్య మందుల పాండు , ఈదులకంటి కైలాస్ , దుబ్బ వెంకన్న , వనం వెంకన్న , ఉప్పునూతల రమేష్ , కాగితం వెంకన్న ,కృష్ణయ్య , జానీ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ రూరల్ : సీపీఐ ఆవిర్భవించి డిసెంబర్ 26నాటికి వంద సంవత్సరంలోకి అడుగుపెడుతున్నందున ఈనెల 30న నల్లగొండలోని ఎన్జీ కళాశాలలో నిర్వహించే సిపిఐ బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో బహిరంగ సభ కరపత్రాన్ని విడుదల చేసి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల కార్యదర్శి ఎండి.సయ్యద్, ధీరావత్ లింగానాయక్, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు ఎన్‌కె.సేమియం, ఎర్రబోతు పద్మ, గుమ్మకొండ అంజమ్మ, ఎండి.రహీం తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట: మండల కేంద్రంలో గురువారం సీపీఐ 100 సంవత్సరాల ఆవిర్భావ ఉత్సవాల కరపత్రాన్ని విడుదల చేశారు. సీపీఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈనెల 30వ తేదీన నల్గొండ ఎన్జి కాలేజీ గ్రౌండ్ లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

చౌటుప్పల్ రూరల్: ఈనెల 30న నల్లగొండలో జరిగే సీపీఐ శతాబ్ది ఉత్సవాల భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు పిలుపునిచ్చారు. గురువారం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో సీపీఐ పార్టీ శతాబ్ది ఉత్సవాల గోడ పత్రికను ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే యాదగిరిరావు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమ సమయంలో పార్టీ కీలక పాత్ర పోషించిందని అన్నారు. వేలాది ఎకరాలను పేద ప్రజలకు పంచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల పట్టణ శాఖ కార్యదర్శిలు పల్లె శేఖర్ రెడ్డి పగిళ్ల మోహన్ రెడ్డి నాయకులు ఉడత రామలింగం కొండూరి వెంకటేష్ పిల్లి శంకర్ రొండి నరసింహ ఎస్.ఏ రెహమాన్ బద్దుల సుధాకర్ వెంకటేష్ సైదులు శ్రీను బాబు ఈశ్వర్ పాల్గొన్నారు.

వికలాంగులకు సేవ చేయడం గొప్పవరం

నవతెలంగాణ-చింతపల్లి



వికలాంగులకు సేవ చేయడం గొప్ప వరమని జిల్లా మహిళా శిశు సంక్షేమ, వయోవృద్ధులు వికలాంగుల సంక్షేమ అధికారి కృష్ణవేణి అన్నారు. గురువారం చింతపల్లి మండలంలోని మాల్‌లో సర్వ్ ఆఫ్ వే హోమ్ మానసిక వికలాంగులకు హైదరాబాద్ ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో మానసిక వికలాంగులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరానికి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, మరియు దివ్యాంగుల సంక్షేమ అధికారి కృష్ణవేణి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దివ్యాంగులు మానసిక వికలాంగులకు సేవ చేయడం గొప్ప వరమని వారన్నారు. సర్వ్ ఆఫ్వే హోమ్ నిర్వాహకులు అనిల్ కుమార్‌ను అభినందించారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేసిన వారిని అభినందించారు. అనంతరం గ్రామాల్లోని 450 మంది వికలాంగులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేయాలని, ప్రభుత్వం నుండే కాకుండా స్వచ్ఛంద సంస్థలు కూడా సహాయం చేయాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, దేవాలయ కమిటీ చైర్మెన్ ఊరే లక్ష్మణ్, భాస్కర్, స్వచ్ఛంద సంస్థ వైస్ ప్రెసిడెంట్ మీనాక్షి, చంద్రశేఖర్, యాదగిరి,ధనలక్ష్మి, రాములు చారి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో గురువారం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాల బాలికల కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 256 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. క్రీడలను జిల్లా కబడీ అసోసియేషన్ అధ్యక్షులు గొంగిడి మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. భవిష్యత్తులో కబడ్డీ క్రీడాకారులకు మంచి అవకాశాలు వస్తాయని సహకరిస్తానని తెలియజేశారు. ఇందులో సెలెక్ట్ అయిన బాలికల జిల్లా జట్టు ఈనెల 22 నుండి 25 వరకు అకింపేట బాలికల స్పోర్ట్స్ హాస్టల్లో జరుగు రాష్ట్ర క్రీడల్లో పాల్గొంటారు. బాలుల జట్టు ఈనెల 27 నుండి 30 వరకు జనగామలో జరుగు రాష్ట్ర కబడి పోటీలలో పాల్గొంటారు. జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ఆలేరు క్రీడా మైదానంలో 50వ జూనియర్స్ (బాల బాలికల) యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి కబడ్డీ జట్ల ఎంపిక జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, కబాడీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య, కోశాధికారి గంధమాల కుమార్, సహాయ కార్యదర్శి చిందం విజయ్ కుమార్, పూలచంద్ర కుమార్, జిత్తు నరేష్, యాట సందీప్, వ్యాయామ ఉపాధ్యాయులు రమణ, రజని, మరియు ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఘాట్ స్థానంలో అసెంబ్లీని నిర్మించాలనడం అవివేకం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

ఎన్టీఆర్ ఘాట్ స్థానంలో అసెంబ్లీ నిర్మించాలని అనడం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అవివేకానికి నిదర్శనమని టీడీపీ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ రేగుబాల నరసయ్య అన్నారు. యాదగిరిగుట్ట గురువారం ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు వారి ఆత్మ గౌరవదీపిక, తెలంగాణ ప్రాంతంలో పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి తెలంగాణ ప్రజల స్వాతంత్రాన్ని కాపాడిన వ్యక్తి, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన మహనీయుడన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాటలకు నిరసనగా గురువారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో నందమూరి తారకరామారావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తక్షణమే రాజగోపాల్ రెడ్డి క్షమాపణ చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్, ప్రధాన కార్యదర్శి కళ్లెం బాబురావు గౌడ్, మోట కొండూరు మండల పార్టీ కార్యదర్శి గడ్డం అంజయ్య గౌడ్, నాయకులు రాజాసింగ్, నాగరాజు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



కాంగ్రెస్ ఎన్నికల సమయంలో భాగంగా ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని, సీపీఐ(ఎంఎల్) ఎన్‌డిఆర్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కోమటిరెడ్డి అనంతరెడ్డి అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో గురువారం ఆ పార్టీ జిల్లాస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం జన్న మల్లేష్ అధ్యక్షతన నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొస్తే 6 గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి సంవత్సరం దాటినప్పటికీ వాటిని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. టెక్నికల్ సమస్య ఉన్న రైతులకు రుణమాఫీ, కౌలురైతు హామీ,ఆటో కార్మికుల హామీ, ఇందిరమ్మ ఇండ్లు,ఉద్యోగాల భర్తీ,పెన్షన్ హామీ తదితర హామీలన్నీ అమలుగాకనే మిగిలాయి,వీటిని వెంటనే అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉందని అన్నారు.లేనియెడల టిఆర్ఎస్ పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి,రాష్ట్ర నాయకులు పంగ అంజయ్య, వరలక్ష్మి,బాలమల్లేష్,చంద్రయ్య, రాజయ్య,కరుణాకర్, నాగరాజు, శ్రవణ్ , గణేష్, ప్రశాంత్,యాదయ్య, లక్ష్మయ్య, లక్ష్మి నర్సయ్యలు పాల్గొన్నారు.

రైతు బీమా క్లైమ్ వెంటనే అప్లోడింగ్ చేయాలి

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం

మండలంలోని రైతుల బీమా బీమా క్లైమ్ డాక్యుమెంట్ అప్లోడింగ్ ఆలస్యం చేయకుండా వెంటనే అప్లోడింగ్ చేయాలని ఆలేరు ఏడిఏ పద్మావతి అన్నారు. గురువారం మండలంలోని పల్లెర్ల గ్రామంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్రిసెన్సిస్,రుణమాఫీ, యాసంగి పంట వివరాలు అధికారుల తో ఆమె చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అపర్ణ వ్యవసాయ విస్తరణ అధికారులు మనీషా, సరిత,సౌమ్య,శ్రీకర్,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణస్వామి ఆశయ సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

కొరివి కృష్ణస్వామి ఆశయ సాధనతోనే బీసీలు బహుజన రాజ్యాన్ని సాధించుకోవాలని బీసీ జేఏసీ నాయకులు దాసరాజు జయరాజు, చేగొండి మురళీయాదవ్, దళిత సంఘాల నాయకులు డాక్టర్ రాజు పిలుపునిచ్చారు. గురువారం కొరివి కృష్ణస్వామి 57వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని జ్యోతిరావుపూలే భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కొరివి కృష్ణస్వామి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పత్రికను ఏర్పాటు చేశారని, హైద్రాబాద్ నగర తొలి మేయర్‌గా ప్రజలకు సేవలు చేశారని అన్నారు. ఆయన స్ఫూర్తితో బీసీలంతా ఏకమై ఏకతాటిపైకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జ్వాలా ఈశ్వరచారి, పున్నా రాములు, బ్రహ్మయ్య, చావలా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలకు తరలిరండి

జిల్లా కోశాధికారివడిత్య రాజు



నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆ సంఘం జిల్లా కోశాధికారి వడిత్య రాజు పిలుపునిచ్చారు.ఈ నెల 28,29,30 తేదీలలో నల్లగొండ జిల్లా కేంద్రంలో జరగనున్న టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర 6వ విద్యా, వైజ్ఞానిక రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ను గురువారం మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి శ్రీ కొనమంచిలి శ్రీనివాస్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలకు ముఖ్య వక్తలుగా మాజీ ఎమ్మెల్సీ ప్రొ.,నాగేశ్వర్, మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి తదితరులు హాజరై ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు సంబంధించిన విషయాలు తెలియజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎరనాగుల సైదులు,మండల కోశాధికారి రేవల్లి రాజేష్,ఎఫ్ డబ్ల్యు ఎఫ్ కన్వీనర్ బి.శైలజ, సీనియర్ నాయకులు జ్వాలా నర్సింహరావు (రిటైర్డ్ పి.ఈ.టి), అమృతయ్య, అమరయ్య,రమణ,హాము, జానీపాష ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు,వి.శైలజ, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి వ్యవసాయ విశ్వవిద్యాలయ వజ్రోత్సవ వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నేడు, రేపు(20, 21న) డైమండ్ జూబ్లీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఉత్సవాలలో భాగంగా రేపు నిర్వహించబోయే రైతు సదస్సు మరియు వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమానికి ఆలేరు మండలం నుండి శుక్రవారం ఉదయం 8 గంటలకు 30 మంది రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు తరలి వెళ్ళనున్నారు. రైతు సదస్సులో భాగంగా రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, లాభసాటి వ్యవసాయ విధానాలు, వివిధ పంట ఉత్పత్తులపై అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. వ్యవసాయం, అనుబంధ రంగాలు, వివిధ విభాగాల ఆధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలతో పాటు వివిధ జిల్లాల నుంచి ఆదర్శ రైతులు సదస్సులో పాలుపంచు కుంటారు. వ్యవసాయ, ఉద్యాన, పశువైద్య వర్సిటీలతో పాటు వ్యవసాయ అనుబంధ శాఖలన్నీ పాల్గొంటాయి.కావున ఇట్టి అవకాశాన్ని ఆలేరు మండల రైతులు సద్వినియోగం వేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎస్ శ్రీనివాస్ తెలిపారు.

అమిత్‌షా రాజీనామా చేయాలి

నవతెలంగాణ-మోత్కూర్

బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానపరిచిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని, గురువారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మరి అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పుణ్యమా నేడు కేంద్రమంత్రిగా ఎంపీగా పదవి అనుభవిస్తూ నిండు పార్లమెంట్లో రాజ్యాంగ నిర్మాతను అవమానపరిచి నటువంటి అమీషాకు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు గుంటి దేవా బోడ శీను కూరెళ్ల పరమేష్ పురుగుల శీను కోక బిక్షం కూడా శ్రీరాములు శీను పాల్గొన్నారు.

పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు వివరాలు తెలిపాలి

డైరెక్టర్లు కల్లూరి సైదమ్మ, కొమ్ము అంజమ్మ

నవతెలంగాణ-రామన్నపేట

ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కేంద్రాలలో జరిగిన దాన్యం కొనుగోలు, ఆదాయ, వ్యయ వివరాలు పాలకవర్గం డైరెక్టర్లకు లిఖిత పురకంగా ఇవ్వాలని పిఏసిఎస్ డైరెక్టర్లు కల్లూరి సైదమ్మనగేష్, కొమ్ము అంజమ్మ అంజయ్య డిమాండ్ చేశారు. గురువారం ఈ మేరకు పిఏసిఎస్ సిఈఓ జంగారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వ్యయ, రాబడుల వివరాలు ఇవ్వాలని సమాచార హక్కు ద్వారా కోరిన వివరాలు ఇవ్వలేదని వెంటనే పాలకవర్గ సభ్యులమైన మాకు తెలపాలని డిమాండ్ చేశారు. చైర్మన్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఐ (ఎం) పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, బావండ్లపల్లి బాలరాజు, మునికుంట్ల లెనిన్, మెట్టు శ్రవణ్ కుమార్, కూనూరు మల్లేశం తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | డిసెంబర్ 20, 2024 | www.navatelangana.com

వ్యవసాయ క్షేత్ర పర్యటనల పై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-చండూరు

స్థానిక చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులకు వ్యవసాయం పై అవగాహన కల్పించడం కోసం గుర్రంపోడులోని శ్రీ చందా గోవింద్ రెడ్డి , ధనమ్మ లా వ్యవసాయ క్షేత్రాన్ని గురువారం సందర్శించారు. వరి, మినుములు, ఎర్ర పప్పు , ఉల్లి,ఉలవలు,బత్తాయి, పత్తి పంటలను సందర్శించి వివరాలు రైతులు గోవింద్ రెడ్డి, ధనమ్మ లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులు జి. యెడవెల్లి గ్రామంలోని రైతు కట్ట సైదులుకు చెందిన చెరకు పంటను సందర్శించి అనేక సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థలచైర్మెన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు ,డైరెక్టర్ సరికొండ వెంకన్న ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, పాలకూరి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- మున్సిపల్ మాజీ చైర్మెన్(బిజెఆర్) బర్రె జహంగీర్



నవతెలంగాణ-భువనగిరి

అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అందిస్తుందని మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ అన్నారు. భువనగిరి మున్సిపల్ పట్టణ పరిధిలోని 8వ వార్డు సీతానగర్ లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పాల్గొని అధికారులు చేప్పటిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే పనులను పరిశీలించి ఇందిరమ్మ యాప్‌లో లబ్దిదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆన్లైన్ అప్లోడ్ అధికారి పాండు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉడత రమేష్, సిరుపంగ నాగరాజ్ గోపి మనమ్మ, కూర నాగేందర్, ఎండి కరీం ,లబ్ధిదారులు పాల్గొన్నారు.



సాగుకు సిద్ధం

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా యాసంగి సాగుపనులు ముమ్మరంగా సాగుతున్నాయి. 2024-25 సంవత్సరానికి సంబంధించి ఉమ్మడి జిల్లాలో 14, 05,312 ఎకరాల్లో వరి సాగు చేపట్టనున్నట్లు వ్యవసాయాధికారులు అంచనా వేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కృష్ణా, మూసీ పరివాహక ప్రాంతంతో పాటు ఇటీవల కురిసిన వర్షాలతో భూగర్భ జలాలు పెరిగి బోర్ల ద్వారా సాగు చేసేందుకు రైతులు సమయత్తమవుతున్నారు.

- ఉమ్మడి జిల్లాలో 14, 05,312 ఎకరాల్లో వరి సాగు
- నాట్ల కోసం ఇతర గ్రామాలనుంచి కూలీలు
- ఎకరానికి రూ.4వేల నుంచి 6వేల కూలి

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్లగొండ.5, 83,620, సూర్యాపేట.5, 02,372 యాదాద్రి భువనగిరి 3,19,320 ఉమ్మడి జిల్లాలోని చాలా గ్రామాల్లో 50 శాతానికి పైగా నాట్లు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ముందస్తుగా విత్తనాలు అందుబాటులో ఉంచారు. .

. యాసంగి పంటకు 3,27,417 మెట్రిక్ టన్నుల ఎరువులు అంచనా.

యాసంగి పంటకు 3,27,417 మెట్రిక్ టన్నుల (ఎంటీ) ఎరువులు కావాల్సి ఉంది. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1,21,343 ఎంటీలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. దాదాపు 2. 20లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు కావాల్సి ఉండటంతో తెప్పించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

నాట్ల కోసం ఇతర గ్రామాలనుంచి కూలీలు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఒకేసారి యాసంగి నాట్లు ప్రారంభం కావడంతో గ్రామాల్లో కూలీల కొరత ఏర్పడింది. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి కూలీలు వందల సంఖ్యలో గ్రామాలకు చేరుకొని అక్కడే తాత్కాలిక గుడిసెలు ఏర్పాటు చేసుకొని నాట్లు వేస్తున్నారు. గ్రామాల నుంచి వచ్చిన కుటుంబాలు గ్రామాల్లో ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ గుడిసెలు వేసుకుని ఉంటున్నారు. వారికోసం గ్రామస్తులు మంచినీటి సౌకర్యాలు కల్పిస్తున్నారు.

ఎకరానికి రూ.4వేల నుంచి 6వేలు

గ్రామాల్లో కూలీల సంఖ్య తగ్గిపోవడంతో ఇతర జిల్లాల నుంచి వస్తున్న కూలీలకు భారీగా డిమాండ్ పెరిగింది. నల్లగొండ జిల్లాలో ఎకరానికి 6000 రూపాయలు చొప్పున నాట్లు వేసినందుకు తీసుకుంటున్నారు. సూర్యాపేట జిల్లాలో 4వేల రూపాయలు తీసుకుంటున్నట్లు రైతులు పేర్కొంటున్నారు.

ముగ్గురు దొంగల అరెస్టు

- రూ.30 లక్షల విలువ గల 2 కార్లు, 16 బైక్‌లు సీజ్
- ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



నవ తెలంగాణ-సూర్యాపేట

కార్లు, బైకుల దొంగతనానికి పాల్పడుతున్న ముగ్గురు దొంగలను అరెస్ట్ చేసి కే,30 లక్షల విలువ గల 2 కార్లు, 16 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ తెలిపారు. గురువారం స్థానిక జిల్లా పోలీసు కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సికింద్రాబాద్ కు చెందిన కొరపాటి నర్సింగ్ రావు,ఆంధ్రప్రదేశ్ లోని మన్యం జిల్లా కు చెందిన బాత ప్రసాద్ లు ఇద్దరు కలిసి కార్లు అద్దెకు తీసుకుని మార్గ మధ్యలో డ్రైవర్ తో కలిసి మద్యం తాగి డ్రైవర్ మత్తులోకి వెళ్ళగానే కార్లు దొంగతనం చేసేవారు. మరికొన్ని సార్లు లిఫ్టబ అడిగి డ్రైవర్ మార్గ మధ్యలో అవసరాలకోసం కారు, బైక్స్ ఆపితే ఆదును చూసి వాహనాలు ఎత్తుకెళ్లడం చేస్తుంటారు. ఇలా 2 కార్లు, 4 బైకులను వారు దొంగతనం చేశారు.ఈ క్రమంలో బుధవారం టూ టౌన్ పోలీసులు జాతీయ రహదారి పై వాహనాలు తనికి చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానంగా తిరుగుతుండగా వారిని ఆధుపులోకి తీసుకుని విచారించారు. వారు వాహనాలు దొంగతనానికి పాల్పడుతున్నామని ఒప్పుకున్నారు. కార్లు అద్దెకు తీసుకుని మార్గ మధ్యలో డ్రైవర్ తో కలిసి మద్యం తాగి డ్రైవర్ మత్తులోకి వెళ్ళగానే కార్లు దొంగతనం చేస్తునట్లు ఒప్పుకున్నారు. అలాగే పార్క్ చేసిన బైక్ లను సైతం నకిలీ తాళం తో లేదా, తాళం పగలగొట్టి బైక్ దొంగతనాలు చేస్తున్నామని ఒప్పుకున్నారు. వీరి నుండి ఒక ఏర్టీ గా కారు, ఒక ఇన్నోవా కారు, స్పెండర్, యూనికార్న్, పల్సర్, యాక్టివా మొత్తం నాలుగు బైక్స్ స్వాదినం చేసుకుని నింధితులను రిమాండ్ కు తరలించారు. నింధితుడు ప్రసాద్ పై గతంలో విశాఖపట్నం లో 2 కేసులు ఉన్నాయి.

మరో కేసులో 12 బైకులు స్వాధీనం

హుజుర్ నగర్ కు చెందిన గుంజ శ్రీకాంత్ కాలేజీలు, హాస్పిటల్స్ వద్ద పార్క్ చేసిన వాహనాలను నకిలీ తాళంతో తీసి దొంగతనాలు చేస్తున్నాడు. టౌన్ ఇన్‌స్పెక్టర్ , సిబ్బంది కొత్త బస్టాండ్ వద్ద వాహనాలు తనికి చేస్తుండగా వ్యక్తిని అనుమానాస్పదస్థితిలో పట్టుకున్నారు. విచారించగా హుజూర్ నగర్ కు చెందిన గుంజ శ్రీకాంత్ గా గుర్తించారు. కాలేజీలు, హాస్పిటల్స్ వద్ద పార్క్ చేసిన వాహనాలను నకిలీ తాళం తో తీసి దొంగతనాలు చేస్తునట్లు ఒప్పుకున్నాడు. ఇతనిని వద్ద నుండి 12 కేసుల్లో 12 బైకులు స్వాధీనం చేసుకుని నిందితుణ్ణి రిమాండ్ కు తరలించారు.ఈ కేసుల పర్యవేక్షణలో బాగా పని చేసిన డిఎస్పీ రవి, పట్టణ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, ఎస్సైలు అంజనేయులు, ఏడుకొండలు, కుశలవ, సైదులు, టెక్నికల్ సిబ్బంది కర్నాకర్, కృష్ణ, శివ, సుధాకర్, రవి, మధు లను ఎస్పి అభినందించి రివార్డ్ లు అందజేశారు.



అమిత్‌షా వ్యాఖ్యలను ఖండించిన ప్రజా సంఘాలు

నవతెలంగాణ-భువనగిరి

డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పైన రాజ్యసభలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను కేవీపీఎస్, వ్యకాస, డీవైఎఫ్ఐ, కల్లుగీత కార్మిక సంఘాల జిల్లా కమిటీలు తీవ్రంగా ఖండించాయి. అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని, భారత జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాయి. గురువారం స్థానిక బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం దగ్గర హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల జిల్లా కార్యదర్శులు కొండమడుగు నర్సింహ్మ అన్నంపట్ల కృష్ణ, గడ్డం వెంకటేష్, బొలగాని జయరాములు మాట్లాడుతూ.. అమిత్ షా వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వర్గాలకు జరిగిన అవమానమని అన్నారు. భారత రాజ్యాంగంపై బిజెపి చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి వనం రాజు, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్లాపురం వెంకటేష్ , డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎండి. సలీం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు న్యాయవాది బొడ్డు కిషన్, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కమిటి సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, నాయకులు పాలడుగు రవి, నల్లగారి నర్సింహ, మావురం కృష్ణ పాల్గొన్నారు.

ఆశాలకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలి

- ఆశా బస్సు జాతాను జయప్రదం చేయండి
- చిన్నపాక లక్ష్మీనారాయణ



నవతెలంగాణ -క్లాక్‌టవర్

ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆశాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన 18వేల రూపాయల ఫిక్స్‌డ్ వేతనం, పని భద్రత హామీలను అమలు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 31 వరకు జరిగే రాష్ట్ర వ్యాప్త బస్సు జాతాను జయప్రదం చేయాలని ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ అధ్యక్ష కార్యదర్శులు డి మహేశ్వరి, టి వెంకటమ్మ కోరారు. గురువారం స్థానికంగా ఆశాబస్సు జాత పోస్టర్ ను ఆవిష్కరించి వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 28 వేల మంది ఆశా వర్కర్లు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఆరోగ్య వారధిలా పనిచేస్తున్నారన్నారు. వీరు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆరోగ్య సూచనలు, సలహాలు ఇస్తూ గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నారన్నారు. వీరికి ప్రభుత్వం వేతనాలు ఇవ్వకుండా పారితోషికాల పేరిట వీరి శ్రమను కారు చౌకగా దోపిడీ చేస్తుందని ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ఆరోగ్య వ్యవస్థకు మూల స్తంభాలుగా పనిచేస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, వీరికి ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు చెల్లిస్తూ పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న బస్సు జాత ఈనెల 24న దేవరకొండ, 25న నల్గొండ కు చేరుకుంటుందని ఈ సందర్భంగా జరిగే సభలు ర్యాలీలలో జిల్లా ఆశా వర్కర్లంతా ఈ జాతా కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, జిల్లా నాయకులు పోలె సత్యనారాయణ ఆశ యూనియన్ నాయకులు ప్రేమలత, సిహెచ్ వీరభద్రమ్మ, ఏ సౌజన్య, సి శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ ను అవమానించిన అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

- టీపీసీసీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు
- దళిత ద్రోహి అమిత్ షా...మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్
- అమిత్ షా బేషరతుగా క్షమాపణలు చెప్పాలి
- జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, కౌన్సిలర్ బైరు శైలేందర్ గౌడ్

నవతెలంగాణ-సూర్యాపేట

పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాను కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని టీపీసీసీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్, జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, కౌన్సిలర్ బైరు శైలేందర్‌గౌడ్ లు డిమాండ్ చేశారు. మాజీమంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం రాత్రి స్థానిక కొత్త బస్టాండ్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడారు. అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు బీజేపీ అహంకారానికి నిదర్శనమన్నారు. దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ ప్రజల మనోభావాలు తీవ్రంగా దెబ్బతీసినట్లేనని పేర్కొన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుస్మృతిని అమలు చేసేందుకు సంఘ్ పరివార్ కుట్రలో భాగమేనని విమర్శించారు. రాజ్యాంగ నిర్మాతను ప్రతిసారి హేళన చేస్తోందని తెలిపారు. మన రాజ్యాంగం మీద బీజేపీకి గౌరవం లేదని మరోసారి నిరూపితం అయ్యిందన్నారు. అంబేద్కర్‌ను అవమానించినందుకు అమిత్‌షా వెంటనే క్షమాపణలు చెప్పాలని, మంత్రి పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెంచల శ్రీనివాస్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొలగాని బాలుగౌడ్, డీసీసీ కార్యదర్శిలు రుద్రంగి రవి, నాగుల వాసు, మున్సిపల్ కౌన్సిలర్ గండూరి రమేష్, చిరివెళ్ల శభరి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా సేవాదాల్ చీఫ్ ఆలేటి మాణిక్యం, పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పిడమర్తి రాజు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జావేద్ బేగ్, పట్టణ ఎన్‌యస్‌యుఐ అధ్యక్షుడు నాని, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం వెంకన్న, సాజిద్, జమండ్ల సత్యనారాయణ రెడ్డి,చెంచల నిఖిల్, రణబోతు సైదిరెడ్డి, నాగేల్లి అరుణ్, పిడమర్తి ఉపేందర్, ఇజ్రార్ అహ్మద్, కసాని పాపయ్య, గౌస్, స్టాలిన్ ధర్మపురం, కొండూరు మహేష్, కత్తి వెంకన్న, వినయ్, అంతటి పాపయ్య, షాదం దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో వేయాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి



నవతెలంగాణ-రామన్నపేట

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం కొనుగోలు చేసి 25రోజులు గడుస్తున్నా ఇప్పటికి జిల్లా వ్యాప్తంగా 30 శాతం మంది రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు జమ కాలేదని, వెంటనే బాంకుల్లో జమ చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఐకెపి, పిఎసిఎస్, నాబార్డ్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో బిల్లులు కొట్టి ఓటీపీ పూర్తిచేసి 25రోజులు గడుస్తున్నా ఇప్పటికీ రైతులకు దాన్యం డబ్బులు ఖాతాల్లో పడకపోవటంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ధాన్యం కొనుగోలు కాగానే 24గంటల్లో ఖాతాల్లో డబ్బులు జామచేస్తామన్న ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం తగదన్నారు. డబ్బులు జమచేయాలని లేని పక్షంలో రైతులతో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల అధ్యక్షుడు గన్నెబోయిన విజయభాస్కర్, నాయకులు కందుల హనుమంతు, బావండ్లపల్లి బాలరాజు, మునికుంట్ల లెనిన్, గంటెపాక శివకుమార్, ఎర్ర రవీందర్, దోమలపల్లి నర్సింహ పాల్గొన్నారు.

ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి కాల్వలకు నిధుల మంజూరు హర్షణీయం

- పీసీసీ మాజీ కార్యదర్శి గోదాసు పృథ్వీరాజ్



నవతెలంగాణ-రామన్నపేట

రెండు దశాబ్దాల కాలంగా ఆగుతూ సాగుతూ దీర్ఘకాలంగా నిర్లక్ష్యానికి గురవుతున్న, ఐదు మండలాల రైతులు ఎదురుచూస్తున్న ధర్మారెడ్డిపల్లి పిలాయిపల్లి కాలువలకు రూ.210.20 కోట్లు మంజూరు చేయడం హర్షనీయమని పీసీసీ మాజీ కార్యదర్శి గోదాసు పృథ్వీరాజ్, మాజీ ఎంపిటిసి మొహమ్మద్ రెహాన్ అన్నారు. నిధులు మంజూరు చేయడంలో ప్రత్యేక శ్రద్ధ చూపిన స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశమును హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలుసుకొని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలోనూ రూ.320 కోట్లు మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే వీరేశందేనన్నారు. కాలువల ఆధునీకరణ పనులు సంవత్సర కాలంలో పూర్తి చేయడానికి ఎమ్మెల్యే కృత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. ఈ నిధులతో కాలువల వెడల్పు పెంచడం, గైడ్వాల్స్ నిర్మాణం, భూ సేకరణ చేపట్ట నున్నట్లు వారు తెలిపారు.

నూతన ఉపాధ్యాయులకు సకాలంలో వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-నాంపల్లి

ఇటీవల డీఎస్సీ ద్వారా ఎంపికై మండలంలో నియామకం కాబడిన నూతన ఉపాధ్యాయులకు వేతనాలను సకాలంలో చెల్లించాలని కోరుతూ టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం నాంపల్లి ఎస్‌టిఓకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కస్పరాజు వెంకన్న పాల్గొన్నారు.

శ్రీ పచ్చల కట్టా సోమేశ్వరాలయం ట్రస్ట్ బోర్డు చైర్మెన్‌గా రాజు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని అతి పురాతన స్వయంభు శ్రీ పచ్చల కట్ట చండీ సోమేశ్వరాలయం దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మెన్‌గా భువనగిరి పట్టణం ఇందిరా నగర్‌కు చెందిన కొల్లూరి రాజును మరియు సభ్యులుగా పట్టణానికి చెందిన నరాల జంగయ్య యాదవ్ ,సోమ రవీందర్ రెడ్డి, బచ్చు రాజేంద్రప్రసాద్, కాల్వ స్వాతి ఆలయ ప్రధాన అర్చకులు కప్పగంతుల నాగరాజు శర్మని ఎక్స్ అఫీషియో సభ్యులుగా నియమిస్తూ రాష్ట్ర దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం నూతనంగా నియామకం కాబడ్డ కమిటీ చైర్మన్, సభ్యులను గురువారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శాసనసభ వద్ద అభినందించి శు భాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీ చైర్మన్ సభ్యులు మాట్లాడుతూ తమ నియామకానికి సిఫారసు చేసి సహకరించిన స్థానిక కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, తంగేళ్లపల్లి రవికుమార్, కూర వెంకటేష్ ,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేస్ చిస్తీకి కృతజ్ఞతలు తెలిపారు.

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం



నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

గ్రామ పంచాయతి కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు అన్నారు. గురువారం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవో ఎంపీవోలకు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. జీపీ కార్మికుల చేత ప్రభుత్వం ఎట్టి చాకిరి చేయించుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తెలంగాణ గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనంతో పాటు ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాలను కల్పిస్తూ ప్రమాద బీమా సౌకర్యాన్ని తక్షణమే అమలు చేయాలని వారు కోరారు అదేవిధంగా కార్మికులకు గత ఐదు నెలలుగా వేతనాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని వచ్చే వేతనమే తక్కువగా ఉంది అంటే ప్రభుత్వం ద్వారా వచ్చే వేతనము 5 నెలలుగా అందగా కార్మికులు అప్పుచేసి కుటుంబాలను పోషించుకుంటున్నారని అన్నారు వెంటనే కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నిధితో పాటు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు కలకొండ బాబు సలీం స్వామి జయమ్మ శంకరయ్య శారదమ్మ కిష్టయ్య ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు

బొమ్మలరామారం: గ్రామపంచాయతీ కార్మికుల కనీస వేతనాలు అందజేసి వారి సమస్యలను పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ర్యకలశ్రీశైలం అన్నారు. మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా గురువారం నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. గ్రామాల్లో గత కాలం నుంచి వెట్టిచాకిరి చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం సరికాదన్నారు. కారోబార్ సహాయ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీపతి బాలరాజు, చింతల యాదగిరి, ఉపాధ్యక్షులు గంగోజి లక్ష్మి కాంత్ ,కోశాధికారి కొండమడుగు బాలయ్య, మండల కమిటీ సభ్యులు ప్యారారం వెంకటేష్, కీసరి శతనారి, రంగాపురం నరసమ్మ, ఊట్ల లక్ష్మి, కోరమైన బాలమణి, ఉద్యమారి కలమ్మ, పాల్గొన్నారు.

రామన్నపేట: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న 60 వేల మంది కార్మికులందరినీ శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి, వారికి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్



(సిఐటియు) జిల్లా అధ్యక్షుడు బందెల బిక్షం, సీఐటీయూ జిల్లా కమిటి సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం డిమాండ్ చేశారు. గురువారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట, అంతకుముందు స్థానిక సుభాష్ సెంటర్ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ యాకుబ్ నాయక్ కు వినతి ఆఅందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి కార్మికుల వెళ్లకుండా అక్రమ అరెస్టులను, నిర్బంధాలను వ్యతిరేకిస్తూన్నామన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చర్చించి, నిర్ణయం తీసుకొని యెడల ఈనెల 26, 27న టోకెన్ సమ్మె చేస్తామని, భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల కార్యదర్శి నకిరేకంటి రాము, మండల అధ్యక్షులు గాదె ఎల్లయ్య, మండల మహిళా కో కన్వీనర్ మంచాల రేణుక, ఉప్పునూతల నర్సింహా, బూడిద ముత్తయ్య, జినుక లక్ష్మమ్మ, వడ్డేపల్లి రాములు, గాదె సాయులు, బలగూరి చెన్నయ్య, బూడిద కళమ్మ, వస్తూప్పల లక్ష్మమ్మ, గాదె మంగమ్మ, కొమ్ము కవిత, ముల్కలపల్లి జయమ్మ జిపి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూరు: గ్రామపంచాయతీ కార్మికులు ఈనెల27,28 తేదీలలో రెండు రోజులపాటు టోకెన్ సమ్మెలో పాల్గొంటామని మోటకొండూరు మండల ఎంపీడీవో ఇందిరాకి ఎంపీఓ చంద్రశేఖర్‌లకు సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ అందజేత తెలంగాణ గ్రామ పంచాయతి ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగాఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 27, 28 తేదీలలో జరిగే టోకెన్ సమ్మెలో కార్మికులంతా పాల్గొని తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం నిర్వహించాలని సిఐటియు జిల్లా నాయకులు కొల్లూరి అంజనేయులు జిపి సంఘం గౌరవ అధ్యక్షులు గోసంగి పరమేష్ కార్మికులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం స్పందించకుంటే జనవరి 4 తర్వాత నిరవధిక సమ్మెకు వెళ న్నట్టు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ వడ్డెబోయిన మహేందర్, బైరపాక సర్వయ్యఆడెపు ఇస్తారి, పంగ రాములు, గంధ మల్ల నరసింహ పల్లె మనమ్మ పానుగంటి లక్ష్మీనరసింహ బొట్ల మైసయ్య వంగపల్లి బాబు, బోగారం బిక్షపతి ,లలిత అరుణ యాదమ్మ ఎల్లమ్మ, యాదయ్య రాములు బాలయ్య పాల్గొన్నారు.



చౌటుప్పల్ రూరల్: తమ సమస్యల పరిష్కారానికి హైదరాబాద్ ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద ధర్నాకు పోతున్న గ్రామపంచాయతీ కార్మికులను ముందస్తు అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ గురువారం చౌటుప్పల్ మండల ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ ఆదిమూలం నందీశ్వర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని,రెండవ పిఆర్సి అమలు చేయాలని,గ్రామపంచాయతీలో అదనంగా తీసుకున్న కార్మికులను ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. .ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ కార్మికులు నాయకులు మాంద్ర శీను,పాపయ్య,ఎర్ర పెంటమ్మ,లక్ష్మమ్మ,మంగమ్మ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

కేంద్ర హోంమంత్రి క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ అవమానపరిచిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలని టీపీసీసీ జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాష అన్నారు. అంబేద్కర్‌ను అవమానపరిస్తే బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్‌లోను మరియు పార్లమెంట్ వెలుపల బీజేపీ పార్టీని అందుకు కారణమైన ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయడం లేదని ఆయన అన్నారు బిజెపి పట్ల బిఆర్ఎస్ వైఖరి స్పష్టం చేయాలన్నారు రాష్ట్రవ్యాప్తంగా దళిత సంఘాలు అమిత్‌షాపై ఫిర్యాదు చేయటానికి సిద్ధమవుతున్నాయన్నారు..

రావెళ్ల సాయిశ్రీ ఆధ్యాత్మిక సేవాభావం ఆదర్శనీయం

నవతెలంగాణ-కోదాడ టౌన్

అయ్యప్ప స్వాములకు అన్నదానం అభినందనీయమని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రావెళ్ల రావెళ్ల కృష్ణారావు, మాలతి దంపతుల కుమార్తె రావెళ్ళ సాయిశ్రీ పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. జన్మదిన వేడుకలని వృధా ఖర్చులు చేసే ఈ రోజుల్లో రావెళ్ళ సాయిశ్రీ అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం ఆదర్శనీయమన్నారు. సాయి శ్రీ ఆధ్యాత్మిక సేవా భావాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రావెళ్ల కృష్ణారావు మాలతి, తాళ్లూరి నరసింహారావు సరిత సందీప్ సాయి పాల్గొన్నారు

శాకాహారమే మానవులకు సరియైన ఆహారం

నవతెలంగాణ-సూర్యాపేట

శాకాహారమే మానవులకు సరైన ఆహారం అని, రాజమండ్రి పీఎస్ఎస్ఎం విశిష్ట అతిథి గణేష్ తెలిపారు. గురువారం స్థానిక జమ్మిగడ్డలో గల శివ సాయి పిరమిడ్ ధ్యాన మందిరం పంచమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిరమిడ్‌లో ధ్యానం చేసినప్పుడు, పిరమిడ్ శక్తి వలన శరీరంలో విద్యుత్ అయస్కాంత జీవన రసాయన చర్యలు జరిగి దేహంలోని ప్రతి కణం శుభ్రపరచడం జరుగుతుందని పేర్కొన్నారు. అన్ని అవయవాల కణజాలం సామర్థ్యం పెరిగి అఖండమైన మానసిక వికాసం కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో శివ సాయి పిరమిడ్ ట్రస్ట్ కమిటీ అధ్యక్షులు తోట నాగమణి, ప్రధాన కార్యదర్శి గుండా వెంకటేశ్వర్లు, కోశాధికారి చందా విశ్వం, జాయింట్ సెక్రటరీ మాను పూరి దయాసాగర్, ఉపాధ్యక్షులు కక్కిరేణి చంద్రశేఖర్, కక్కిరేణి రవిచంద్ర, గౌరవాధ్యక్షులు కోటగిరి రాధాకృష్ణ, సుధాకర్ పివిసి అధినేత మీలా మహదేవ్, తోట శ్యాం ప్రసాద్, పెద్దిరెడ్డి గణేష్ , తోట రమేష్, సవరల సత్యనారాయణ, తోట సత్యనారాయణ, కర్నాటి నాగేశ్వరరావు, వెంపటి నాగరాజు, సింగరకొండ శ్రవణ్‌కుమార్, బొలిశెట్టి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చేంజ్ మేకర్స్ అవార్డు తీసుకున్న సూర్యాపేట మున్సిపాలిటీ

నవతెలంగాణ-సూర్యాపేట

స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా స్వచ్ఛత కార్యక్రమాలు, స్వచ్ఛ సర్వేక్షన్‌లో మెరుగైన ప్రదర్శన, ప్లాస్టిక్ వ్యర్థాలతో టైల్స్ బ్రిక్స్ మ్యాట్లు ఇతర వస్తువులు తయారు చేయడంలో సూర్యాపేట మున్సిపాలిటీ చేంజ్ మేకర్స్ అవార్డును అందుకుంది. గురువారం ఢిల్లీలోని సిల్వర్ హోక్‌హాల్‌లో ఏర్పాటు చేసిన చేంజ్ మేకర్స్ కార్యక్రమంలో సీఎస్ఈ డైరెక్టర్ డా సునీత నరైన్ చేతుల మీదుగా చేంజ్ మేకర్ అవార్డును సూర్యాపేట పురపాలక సంఘ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ చిప్పలపల్లి శివప్రసాద్ అందుకోవడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా స్వచ్ కార్యక్రమాలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్‌లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన మున్సిపాలిటీలకు సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్, యంఒహెచ్‌యుఎ సంయుక్తంగా నిర్వహించిన చేంజ్ మేకర్స్ కన్క్లేవ్ కార్యక్రమంలో చేంజ్ మేకర్స్ అవార్డు సూర్యాపేట మున్సిపాలిటీకి రావడం పట్ల చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్న పూర్ణ, కమిషనర్ బి శ్రీనివాస్‌లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పారిశు ద్ధ అధికారులకు, సిబ్బందికి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్‌కి అభినందనలు తెలియజేశారు.

కుట్టు మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ -సూర్యాపేటకలెక్టరేట్

తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఇందిరమ్మ మహిళా శక్తి పథకంలో మైనారిటీ మహిళల కు ఉచిత కుట్టు మిషన్ లు అందివ్వడం జరుగుతుందని జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి జగదీశ్వర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16 నుండి 31.12.2024 వరకు మైనారిటీ మహిళలు ముస్లిం,సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సికి చెందిన వారు tgob-mms.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ పథకంలో నిరుపేద, నిరాశ్రయులు, వితంతువు, విడాకులు అయిన మహిళలు, అనాధ, ఒంటరి మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాల కొరకు మొబైల్ నెం:9247720650, 9492611057 లను సంప్రదించాలని పేర్కొన్నారు.



ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలి

నవతెలంగాణ-నాగారం

ఎస్సారెస్పీ నీటిని వెంటనే విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ(ఎం) నాయకులు కడియం కుమార్, దేవరకొండ యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాగారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. యాసంగి పొలం చేసుకోవడానికి రైతులు ఎదురుచూస్తున్నారని అధికారులు తక్షణమే స్పందించి ఎస్సారెస్పీ కాలువ ద్వారా సాగునీరు అందించాలని కోరారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు ఇవ్వాలని కోరారు. సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు గుడిపురి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు బిక్షం, మహేందర్, పద్మ పాల్గొన్నారు.

అరెస్టులతో మాలలఉద్యమాన్ని ఆపలేరు

మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మధుబాబు

నవ తెలంగాణ -క్లాక్ టవర్

అరెస్టులతో మాలల ఉద్యమాన్ని ఆపలేరని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు లకుమాల మధు బాబు మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర అసెంబ్లీ ముట్టడి కి వెళ్లకుండా గురువారం మధుబాబును అరెస్టు చేసి నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా ఆయన అసెంబ్లీ ముట్టడిని భగ్నం చేయడానికి మాలలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

సైబర్ నేరాల దర్యాప్తులో బ్యాంకర్స్ పోలీసులకు సహకరించాలి

- సైబర్ బాధితుల సత్వర న్యాయానికి బ్యాంకర్స్ పాత్ర కీలకం
- నేర నియంత్రణ కొరకు ప్రతి బ్యాంకు వద్ద తగిన భద్రతా
- సీసీ కెమెరాల ఏర్పాటు చర్యలు తీసుకోవాలి
- ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



సైబర్ నేరాల దర్యాప్తులో బ్యాంకర్స్ పోలీసులకు సహకరించాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు. సైబర్ నేరాల నివారణ, బ్యాంకుల వద్ద భద్రత చర్యలపై జిల్లాలోని వివిధ బ్యాంక్‌లకు చెందిన బ్యాంకు అధికారులతో జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం కో-ఆర్డినేషన్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందుబాటులోకి వచ్చిన సాంకేతికతను వినియోగించుకొని ఎంత వేగంగా అభివృద్ధి చెందుతున్నమో అంతే వేగంగా వివిధ రకాల సైబర్ నేరాలు జరుగుతున్నాయని, స్మార్ట్‌ఫోన్ వినియోగం పెరిగి, క్యాష్ లెస్ లావాదేవీలు జరుగుతున్న ప్రస్తుత రోజుల్లో సులువుగా డబ్బులు సంపాదించాలని, ఫిజికల్ కాంటాక్ట్ లేకుండా కేవలం యూపీఐ, బ్యాంక్ అకౌంట్ లను ఆధారంగా చేసుకొన్న, సైబర్ నేరగాళ్లు తప్పుడు మార్గాలను ఎంచుకొని, అమాయక ప్రజలే టార్గెట్ గా వివిధ రకాల సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. సైబర్ నేరాలకు సంభందించి బ్యాంక్ సిబ్బంది దర్యాప్తు అధికారులకు సహకరించాలని, నేరానికి గురైన బ్యాంక్ అకౌంట్స్ సంభందించిన పూర్తి సమాచారాన్ని ఇవ్వాలని సూచించారు. కోర్టు అనుమతితో సైబర్ బాధితులకు చేరవలసిన డబ్బును అకౌంట్ నందు క్రెడిట్ చేసి అట్టి అకౌంట్‌ను అన్-ఫ్రీజింగ్ చేసి సైబర్ బాధితులకు అండగా నిలవాలని సూచించారు. సైబర్ బాధితులు కోల్పోయిన డబ్బు రీఫండ్ అయినప్పుడే వారిలో పోలీసు లపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. ముందస్తు నేర నియంత్రణ చర్యల కొరకు ప్రతి బ్యాంక్‌లోను హై రేసల్యూషన్ కలిగిన సీసీ కెమెరాలను బ్యాంక్ లోపల, బయట పెట్టుకోవాలని అదేవిధంగా ఏటీఎం సెంటర్‌లలో అమార్చాలని సూచించారు. సెక్యూరిటీ అలారంలు బ్యాంక్ లోను, ఏటీఎం సెంటర్‌లలో అమార్చాలని అన్నారు. ప్రతి బ్యాంక్ వద్ద భద్రత సిబ్బందిని 24/7 ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. అలాగే కొంత మంది బ్రోకర్స్ వివిధ స్కీంల ద్వారా అమాయక ప్రజలకులోన్లు ఇప్పిస్తామని మోసం చేస్తున్నారు, అలాంటి వారిని ముందుగానే గమనించి మాకు తెలియపరచాలని అన్నారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాన ఒక్కటే మార్గం అని, వాట్స్ అప్, ఇంస్టాగ్రామ్ ఫేస్ బుక్ వంటి సోషల్ మీడియా ద్వారా వచ్చే అనుమానిత లింక్‌లను, ఏపీకే ఫైల్స్ ఓపెన్ చేయరాదని, ఆన్లైన్‌లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలన్నారు. సైబర్ మోసానికి గురి అయితే 1930కి కాల్ చేసి గాని లేదా www.cybercrime.gov.inలో సైబర్ క్రైమ్ పోర్టల్ నందు రిపోర్ట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ డీఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మి నారాయణ, ఎస్బీ సీఐ రాఘవరావు,1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, జిల్లాలోని వివిధ బ్యాంక్ లకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రజావేదిక

నవతెలంగాణ-గరిడేపల్లి

గరిడేపల్లి ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గురువారం ఉపాధి హామీపై ప్రజావేదికను నిర్వహించారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనులపై ఈనెల 8-18వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. మండలంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గా 1282 పనులు చేయడం జరిగిందని ఈ పనులకు సంబంధించి కూలీలకు రూ.7,04,96,371 చెల్లించడం జరిగిందని ఇదే పనులకు ఉపయోగించిన మెటీరియల్ కోసం రూ.32,96,234 ఖర్చు చేసినట్లు తనిఖీ బృందం తేల్చింది. మొత్తం మండలంలో 7,37,92,605 రూపాయల విలువ గల ఉపాధి హామీ పనులపై తనిఖీ బృందం పూర్తిస్థాయిలో వివరాలు సేకరించి సంబంధిత నివేదికను ప్రజా వేదికలో పాల్గొన్న అధికారుల ముందు ఉంచారు. కల్మలచెరువు మంగాపురం తండా గ్రామాల్లో జరిగిన పొరపాట్లను గుర్తించిన అధికారులు వాటిపై విచారణ జరిపి కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు ఉపాధి హామీ పనులను పారదర్శకంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ప్రజా వేదిక రాత్రి పొద్దుపోయే వరకు జరిగింది. కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో శిరీష, మండల ప్రత్యేక అధికారి శ్యాం ప్రసాద్, ఎంపీడీవో సరోజ, మండల పంచాయతీ అధికారి హరి సింగ్, ఏ వి ఓ లింగారెడ్డి, అసిస్టెంట్ విజిలెన్స్ మేనేజర్ ఆశ రాణి, ఏపీవో సురేష్, ఈసీ సుజాత, టెక్నికల్ అసిస్టెంట్లు, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు, అసిస్టెంట్‌లు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కింది

నవతెలంగాణ-తిరుమలగిరి

ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందని కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షులు వై నరేష్ అన్నారు. గురువారం మండలంలోని సిద్ది సముద్రం గ్రామ పంచాయతీ ఐ కె పి సెంటర్లో రైతులకు బోనస్ జమ అయిన సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు పండుగా సంబరాల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రకటించిన విధంగానే రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు 500 రూపాయల బోనస్ ఇస్తామన్న హామీని అమలు చేశారని అన్నారు. ఈ అమలుతో ప్రతిపక్ష పార్టీలకు చెంప చెల్లుమన్న విధంగా జరిగిందన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మందుల సామెల్ నాయకత్వంలో తిరుమలగిరి మండలం సంవత్సరం కాలంలోనే అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ జుమ్మి లాల్ నాయక్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, ఎన్ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేణు రావు, గ్రామ శాఖ అధ్యక్షులు రవి నాయక్, తొండ గ్రామ శాఖ అధ్యక్షులు నాగన్న, కౌన్సిలర్ భాస్కర్ నాయక్, హీరు నాయక్, డైరెక్టర్ కిష్ట నాయక్, సంతు సేవాలాల్ కమిటీ అధ్యక్షులు రాములు నాయక్, రాజశేఖర్, మామిడాల గ్రామ పార్టీ అధ్యక్షులు గజ్జి లింగయ్య, మర్రికుంట తండా గ్రామ పార్టీ అధ్యక్షులు భాస్కర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-తిరుమలగిరి

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం తెలంగాణ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా మండల కేంద్రంలో సూర్యాపేట జిల్లాకో కన్వీనర్ గంట యాకూబ్, తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ చింతపల్లి శేఖర్‌లను అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో మండల అధ్యక్షులు గంట సందీప్ ఉపాధ్యక్షులు,పెరుమల్ల జానీ తిరుమలగిరి మున్సిపాలిటీ మాల మహానాడు అధ్యక్షులు గంట లక్ష్మణ్,మద్దెల ప్రభుదాస్ గంట సాల్మోన్, గంట బాబు, కాటమల్ల జీవరత్నం ఉన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-తుంగతుర్తి

ఉషోదయ లేజర్ ఐ హాస్పిటల్ రాయపురం నకిరేకల్ వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని పాఠశాల ప్రిన్సిపాల్ పందిరి మల్లయ్య అన్నారు. గురువారం పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు పాఠశాలలో చదువుతున్న 400 మంది విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి పలు సూచన చేశారు .ఎవరికైతే దృష్టిలోపం ఉందో వారిని గుర్తించి వివరాలు తీసుకున్నారు. ప్రతి మనిషికి కళ్ళు ప్రధానమని అట్టి కళ్లను రక్షించుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు.బాల్యం నుంచే దృష్టిలోపం సరిదిద్దడం వల్ల పిల్లల భవిష్యత్తు బావుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజుల సిబ్బంది సంధ్య,,దివ్య, రాజుతోపాటు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు కోట వెంకట గోపాల్, అంబటి రమేష్, తడకమళ్ళ సురేష్రోజీ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'తిరుమలకు క్షేమంగా వెళ్లి రావాలి'

నవతెలంగాణ-సూర్యాపేట

తిరుమల కు పాదయాత్ర చేస్తున్న వారు క్షేమంగా వెళ్లి రావాలని టీపీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు.గురువారం స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అన్నమయ్య రాము, కోడి శివయాదవ్ లు ఇరుముడి కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. గోవిందామాలధారులు 21 రోజులు పూజలు చేసి 20 రోజుల పాటు శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం నుండి తిరుమల తిరుపతి దేవస్థానం వరకు 600 కిలోమీటర్లు పాదయాత్ర చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. గోవిందామాల భక్త బృందంలో అన్నమయ్య రాము, కోడి శివయాదవ్,కాసం రాము, యాదగిరి, హరీష్ తదితరులు పాదయాత్ర చేస్తున్నారని వారు క్షేమంగా వెళ్లి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర్ రావు, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ చెంచల శ్రీనివాస్,పందిరి మల్లేష్,ఆలేటి మాణిక్యం, యలగబోయిన మధు పాల్గొన్నారు.